రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త







## ప్రతి రోజు 100 ఓటర్ల వివరాలు డిజటలైజేషన్ చేయాలి



ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ దీపక్ తివారి

**వికారాబాద్,ప్రభాతవార్త :** ప్రతి రోజు 100 ఓటర్ల వివరాలను డిజిటలైజేషన్ చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి బిఎల్ఓ లను ఆదేశించారు. శుక్రవారం వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఆలంపల్లి, కొత్తగడి వార్డులలో ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పర్యటించి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఏ ఒక్కరూ ఓటు హక్కును కోల్పోకుండా ప్రతి ఇంటి నుండి ఎన్యూమరేషన్ ఫారాలను తీసుకొని డిజిటలైజేషన్ చేయాలని బిఎల్ఓ లకు కలెక్టర్ సూచించారు. శని,ఆదివారాలలో ప్రభుత్వ సెలవు ఉన్నందున తప్పనిసరిగా ఎస్ఐఆర్ ను చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. వార్డులలో విద్యావంతులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సహకారం తీసుకొని ఎస్ఐఆర్ ను వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ తో పాటు అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) సచిన్ బస్వరాజ్ గుట్టూరు, డిఆర్ఓ స్వర్ణలత, తహసిల్దార్ లక్ష్మీ నారాయణ, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి లు ఉన్నారు.

## సిసిటివి వ్యవస్థద్వారా నేరాల నియంత్రణ, ప్రజల భద్రత మరింత బలోపేతం

చార్మినార్‌జోన్ డిఐజి ఎల్ఎస్ చౌహాన్

వివరాలు 2లో




వర్షాల జాడ లేదు...

# ఎండిపోతున్న చెరువులు,కుంటలు



నీళ్ళులేక వెలవెల బోతున్న మంబాపూర్ పెద్దచెరువు

### .....ఆందోళనలో రైతన్నలు

**పెద్దేముల్, జులై 10, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలంలోని పలు గ్రామాల్లో ప్రస్తుత వానకాల పరిస్థితులు సరిగా లేకపోవడంతో చెరువులు, కుంటలు వెలవెల బోతున్నాయి.సాధారణంగా ఈ సమాయానికి నిండుకుండలా కనిపించాల్సిన చెరువులు, కుంటలు ప్రస్తుతం అడుగంటిన దృశ్యాన్ని తలపిస్తున్నాయి. వర్షాకాలంలో కళకళ లాడవలసిన ఆయకట్టు భూములు నీటి కొరతతో ఎడారులను తలపిస్తుండటంతో రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. సాధారణంగా ఈ సమయానికి నారుమళ్ళు పోసే పరిస్థితి ఉండగా వర్షాభావం కారణంగా వ్యవసాయ పనులు ముందుకు సాగడంలేదు. చెరువులు, కుంటలు, వాగులు నీరులేక వెలవెలబోతుండగా ఆయకట్టు భూములు ఎండిపోయి బీళ్ళుగా మారుతున్నాయి. వ్యవసాయంపై ఆధారపడి జీవించే రైతులు పెట్టుబడులు పెట్టినా వర్షాలు కురవకపోవడంతో పంటల సాగుపై అనిశ్చితస్థితి నెలకొంది. ప్రతి ఏడాది జూన్ చివరి నుంచి జులై మొదటి వారంలోనే నారుమళ్ళుపోసి పనులు పూర్తి చేసుకునే రైతులు ఈసారి వర్షాలు కురవక సమయం దాటిపోతుండ టంతో పొలాల వైపు అడుగులు వేయలేని పరిస్థితి ఏర్పడిం దని వాపోతున్నారు. ఇప్పటికే నారుమళ్ళు వేసే సమయం దాటిపోతుండటంతో ఖరీఫ్ పంటల సాగుపై అనిశ్చితస్థితి నెలకొంది. అంతేగాకుండా దిగుబడులపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. వర్షాలు లేక చెరువులు, కుంటలు నీరులేక వెలవెలబోతుండగా, బోరుబావుల నుంచి కూడా ఆశించినంతగా నీరు రావడం లేదని రైతులు చెబుతున్నారు. మరోవైపు పశువులకు తాగునీటి కొరత కూడా ఏర్పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి సిద్ధంగా ఉంచుకున్న రైతులకు, ప్రస్తుతం వర్షాల కోసం ఎదురుచూడడం తప్ప మార్గం కనిపించడంలేదు. వర్షాలు త్వరగా కురవకపోతే ఖరీఫ్ పంటల సాగు తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని వ్యవసాయ నిపుణులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టి రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని రైతు సంఘాలు కోరుతున్నాయి.



ఎడారిగా మారిన ఆయకట్టు భూములు

# రూ.325 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారం అద్వితీయం
- షాద్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్

**షాద్‌నగర్, జులై 10, ప్రభాతవార్త :** పట్టణంలోని 10వ వార్డులో కౌన్సిలర్ శ్రావణి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటి యజమాని చంద్రకళకు కౌన్సిలర్ శ్రావణి సంప్రదాయబద్ధంగా చీరె-సారె అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్ మాట్లాడుతూ, పేదలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక కృషి చేస్తున్నారని, ఆయన చొరవతో నియోజకవర్గంలో సుమారు రూ.325 కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. మొత్తం 3,500 మందికి ఇందిరమ్మ ఇళ్లను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జమ్రుత్ ఖాన్, బీరప్ప, మన్సూర్, సురేష్, వెంకటేష్, రాఘవేందర్, బిక్షపతి, జాంగీర్, చందా భాయ్, రమేష్, రియాన్, మహేందర్ తదితరులు పాల్గొని గృహ



# ఎడ్యుకేషన్ హబ్‌లో 440 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి భూమిపూజ..

**దుద్యాల్, జులై 10, ప్రభాత వార్త:**

కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల ఎడ్యుకేషన్ హబ్‌లో నిర్మించనున్న 440 పడకల అత్యాధునిక ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి శుక్రవారం కాడ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి వేద మంత్రోచ్చారణల మధ్య భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కొబ్బరి కాయ కొట్టి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటు లోకి తీసుకురావడమే లక్ష్యంగా పెద్ద ఎత్తున వైద్య మౌలిక వసతులను అభివృద్ధి చేస్తోందన్నారు. హకింపేట్ నిర్మించనున్న ఈ 440 పడకల ఆసుపత్రి పూర్తయితే కొడంగల్ నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు ఒకే చోట లభిస్తాయని తెలిపారు. అత్యవసర వైద్యం, ప్రసూతి సేవలు, శస్త్రచికిత్సలు, వివిధ ప్రత్యేక విభాగాల సేవలు అందుబాటులోకి రావడంతో జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందన్నారు.



ఆసుపత్రి భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న తిరుపతిరెడ్డి, కాడ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి

కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నాయకత్వంలో కొడంగల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఎడ్యుకేషన్ హబ్‌తో పాటు వైద్యరంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాల అభివృద్ధితో ఈ ప్రాంతం రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను కోరారు.లగచర్ల ఎడ్యుకేషన్ హబ్‌లో ఇప్పటికే విద్యాసంస్థలు, ఇతర ప్రభుత్వ భవనాల నిర్మాణాలు కొనసాగుతున్న నేపథ్యంలో 440 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం ఈ ప్రాంత అభివృద్ధికి మరింత ఊతమిస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# మత్స్యకారుల సంక్షేమం కోసం ఎలాంటి త్యాగానికైనా సిద్ధం

-కోహెడలో రూ.47.03 కోట్లతో ఎగుమతి ఆధారిత ఇంటిగ్రేటెడ్ హోల్‌సేల్ చేపల మార్కెట్‌కు శంకుస్థాపన

**రంగారెడ్డి అర్బన్,జులై 10,ప్రభాతవార్త:** మత్స్యకారుల సంక్షేమం,ముదిరాజుల అభ్యున్నతి కోసం ఎలాంటి అడ్డంకులు ఎదురైనా వెనుకడుగు వేయబోనని,అవసరమైతే మంత్రి,ఎమ్మెల్యే పదవులకే కాకుండా ప్రాణత్యాగానికైనా సిద్ధమని రాష్ట్ర పశు సంవర్ధక,పాడి పరిశ్రమాభివృద్ధి,మత్స్య,యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.రంగారెడ్డి జిల్లా కోహెడలో రూ.47.03 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఎగుమతి ఆధారిత ఇంటిగ్రేటెడ్ హోల్‌సేల్ చేపల మార్కెట్‌కు శుక్రవారం శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉందని,వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపడేందుకు అన్ని విధాలుగా సహకరిస్తోందని తెలిపారు.జాతీయ మత్స్య రైతుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని మత్స్యకారులందరికీ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి,తెలంగాణలో మత్స్య రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం పలు కీలక చర్యలు చేపడుతోందన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద కేంద్ర ప్రభుత్వం 60 శాతం,రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులతో ఈ ప్రతిష్మాత్మక ప్రాజెక్టును అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.దేశంలోనే సముద్రతీర ప్రాంతం కాకుండా అంతర్గత రాష్ట్రంలో ఏర్పాటు కానున్న తొలి ఆధునిక మంచినీటి చేపల ఎగుమతి కేంద్రంగా కోహెడ మార్కెట్ నిలవబోతుందని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ ప్రస్తుతం మంచినీటి చేపల ఉత్పత్తిలో దేశంలోనే అగ్రస్థానంలో ఉందని,రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే చేపలకు జాతీయ,అంతర్జాతీయ మార్కెట్లను అందుబాటులోకి తీసుకు రావడంలో ఈ కేంద్రం కీలకంగా మారుతుందని అన్నారు.ఈ మార్కెట్‌లో శీతల గిడ్డంగులు,చేపల శుద్ధి యూనిట్లు,ప్యాకేజింగ్ కేంద్రాలు,శిక్షణా కేంద్రం,కస్టమ్స్ సదుపాయాలు,భారీ హోల్‌సేల్ ట్రేడింగ్ యార్డు వంటి ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ కేంద్రం ద్వారా సుమారు రెండు వేల మంది వ్యాపారులు వ్యాపారం నిర్వహించే అవకాశం ఉండగా, ఐదు వేల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు.భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ మత్స్య రైతుల దినోత్సవం సందర్భంగా కోహెడలో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు తెలంగాణ మత్స్యకారుల అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని అన్నారు.బ్లూ రివల్యూషన్ లక్ష్యాల సాధనలో భాగంగా మత్స్యకారులకు ఆధునిక మార్కెటింగ్ సౌకర్యాలు,గిట్టుబాటు ధరలు,ఎగుమతి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ కోహెడలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ ఎగుమతి ఆధారిత హోల్‌సేల్ చేపల మార్కెట్ తెలంగాణ మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. విజయవాడ జాతీయ రహదారి,నాగార్జునసాగర్ రహదారి,ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ మార్కెట్ నిర్మాణం చేపట్టడం ద్వారా మత్స్యకారులు, ముదిరాజ్,బెస్త వర్గాలకు విస్తృత ఉపాధి,మార్కెటింగ్ అవకాశాలు లభిస్తాయని తెలిపారు.ఈ ప్రాజెక్టు కోసం సుమారు 13 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. అదనంగా మరో రూ.50 కోట్లు మంజూరు చేసి మొత్తం రూ.100 కోట్లతో అన్ని అత్యాధునిక సౌకర్యాలు కల్పించాలని మంత్రి వాకిటి శ్రీహరిని కోరారు.ఈ కార్యక్రమంలో ఫిషరీస్ డైరెక్టర్ నిఖిల, ఫ్రూట్ మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూధన్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు దూస వెంకటేష్,ఫిషరీస్ అదనపు డైరెక్టర్ మురళీకృష్ణ,జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి,మత్స్యకారులు,ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మత్స్యకారుల సంక్షేమ సంఘనికి చెక్కులు అందజేస్తున్న మంత్రి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీహరి

# ప్రజలకు జవాబుదారీగా పోలీసు సేవలందించాలి

- చార్మినార్ జోన్ డి.ఐ.జి. ఎల్.ఎస్. చౌహాన్ - ప్రమాదాల నివారణ, పెట్రోలింగ్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి
- పరిగి సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన రాష్ట్ర డిఐజి చౌహాన్

**పరిగి ,జులై 10 , ప్రభాతవార్త :** ప్రజలకు జవాబుదారీగా పోలీసు సేవలందిస్తూ, పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలను అందించడంలో ప్రతి పోలీసు అధికారి భాధ్యతగా వ్యవహరించాలని చార్మినార్ జోన్ డి.ఐ.జి ఎల్.ఎస్. చౌహాన్ పేర్కొన్నారు.. వార్షిక తనిఖీల నిర్వహణలో భాగంగా శుక్రవారం , చెన్ గోముల్ పోలీస్ స్టేషన్ , పరిగి సర్కిల్ కార్యాలయాన్ని చార్మినార్ జోన్ డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్, ఐపీఎస్ సందర్శించి,సమగ్ర తనిఖి నిర్వహించారు. వికారాబాద్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ స్నేహ మెహ్రా, ఐపీఎస్ డీఐజీకి స్వాగతం పలికారు.తనిఖీలలో భాగంగా సర్కిల్ కార్యాలయాలు,పోలీస్ స్టేషన్ల పరిసరాలను డి.ఐ.జి. పరిశీలించారు... స్టేషన్ల రికార్డుల నిర్వహణ, మాల్ఖానా, ఆయుధాగారం, వివిధ శాఖల పనితీరు, సిబ్బంది టర్న్అవుట్, క్రమశిక్షణ, యూనిఫాం నిర్వహణను కూలంకుశంగా పరిశీలించి పలు సూచనలు చేశారు.. పోలీసు విధి నిర్వహణ , సంక్షేమం , పనితీరు తదితర అంశాలపై సిబ్బందితో ముఖాముఖి నిర్వహించారు.ఈ సందర్భంగా డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్, ఐపీఎస్ మాట్లాడుతూ.



మిగతా 2లో

-మహిళల ర్యాలీని అడ్డుకున్న పోలీసులు
-జవహర్‌నగర్‌కు వెళ్తున్న మహిళలను అడ్డుకున్న పోలీసులు

# ముదిరిన డంపింగ్ యార్డ్ వివాదం..!




మహిళలను అడ్డుకుంటున్న పోలీసులు

**కొత్తూరు, జులై 10, ప్రభాతవార్త:**

సిద్దాపూర్ గ్రామంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా కొనసాగుతున్న ఉద్యమం శుక్రవారం మరింత ఉధృత మైంది. జవహర్‌నగర్ డంపింగ్ యార్డును సందర్శించేందుకు స్వచ్ఛందంగా బయలుదేరిన మహిళలను కొత్తూరు పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మహిళలకు మద్దతుగా నిలిచారు. ఆయనతో పాటు స్థానిక నాయకులు వద్దే బాలయ్య, మహేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీధర్ తదితరులు కూడా మహిళలతో కలిసి జవహర్‌నగర్‌కు వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని అడ్డుకొని అదుపులోకి తీసుకుని కొత్తూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పోలీసులు, ఆందోళనకారుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకోగా, కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మహిళలు పోలీసుల చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ సాగుతున్న ప్రజాఉద్యమానికి రోజురోజుకూ మద్దతు పెరుగుతున్న నేపథ్యం లో, ముందస్తు శాంతిభద్రతల చర్యల్లో భాగంగానే నేతలను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసు వర్గాల నుంచి సమాచారం అందింది.సిద్దాపూర్‌లో డంపింగ్ యార్డ్ ప్రతిపాదనపై ఇప్పటికే పలుమార్లు ఆందోళనలు, నిరసనలు జరిగిన విషయం తెలిసిందే. శుక్రవారం జరిగిన ఈ పరిణామంతో మరోసారి సిద్దాపూర్ ప్రాంతం ఉద్రిక్తతకు కేంద్రబిందువుగా మారింది.

### పోలీస్ స్టేషన్‌లోనే నిరాహార దీక్ష ప్రారంభించిన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

-డంపింగ్ యార్డ్ రద్దు వరకు పోరాటం కొనసాగిస్తాం
- రిలే దీక్షలకు పిలుపు

**కొత్తూరు, జులై 10, ప్రభాతవార్త:**

సిద్దాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్‌ను వ్యతిరేకిస్తూ సాగుతున్న ఉద్యమం మరో కీలక మలుపు తిరిగింది. జవహర్‌నగర్ డంపింగ్ యార్డును సందర్శించేందుకు బయలుదేరిన మహిళలను పోలీసులు అడ్డుకోవడాన్ని ప్రశ్నిస్తూ నిరసన తెలిపిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డిను శుక్రవారం పోలీసులు అదుపులోకి తీసుకుని కొత్తూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అనంతరం పోలీస్ స్టేషన్‌లోనే విష్ణువర్ధన్ రెడ్డి సంచలన నిర్ణయం ప్రకటించారు. సిద్దాపూర్ ప్రజల డిమాండ్ మేరకు డంపింగ్ యార్డ్ ప్రతిపాదన పూర్తిగా రద్దు చేసే వరకు తాను నిరవధిక రిలే నిరాహార దీక్ష చేపడతానని వెల్లడించారు. ఇదే ఉద్యమానికి నాంది పలుకుతూ, శుక్రవారం నుంచే తన దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల హక్కుల కోసం జరుగుతున్న శాంతియుత ఉద్యమాన్ని అణచివేసేందుకు ప్రభుత్వం పోలీసు వ్యవస్థను వినియోగిస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయడానికి వెళ్తున్న మహిళలను అడ్డుకోవడం, ఉద్యమ నాయకులను అరెస్టు చేయడం బాధాకరమని అన్నారు. డంపింగ్ యార్డ్ ప్రతిపాదన పూర్తిగా ఉపసంహరించుకునే వరకు ఉద్యమం ఏ మాత్రం వెనక్కి తగ్గదని స్పష్టం చేసిన ఆయన, ప్రతి రోజు రిలే నిరాహార దీక్షలు, శాంతియుత నిరసనలు, రాజ్యాంగబద్ధ పోరాట కార్యక్రమాలు కొనసాగుతాయని ప్రకటించారు. ఉద్యమానికి ప్రజలందరూ మద్దతుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. సిద్ధాపూర్ ప్రజల న్యాయమైన డిమాండ్ నెరవేరే వరకు పోరాటం కొనసాగుతుందని ఉద్యమ నాయకులు పేర్కొన్నారు. "జై సిద్ధాపూర్ – డంపింగ్ యార్డ్ రద్దు చేయాలి" అనే నినాదాలతో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.




కోత్తూరు పోలీసు స్టేషన్‌లో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

# ఇందిరమ్మ ఇళ్లపై వసూళ్లు !

**జలాల్‌పూర్ గ్రామస్తుల ఆగ్రహం**

**బషీరాబాద్, జులై 10,ప్రభాతవార్త :** బషీరాబాద్ మండలం జలాల్‌పూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల వ్యవహారంలో అవకతవకలు జరిగాయని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంలో గ్రామ ఉపసర్పంచ్ వ్యవహారంపై తీవ్ర దుమారం రేగుతోంది. మంజూరైన ఇండ్లకు తమ వద్ద డబ్బులు వసూలు చేశారని, ఇదంతా ఉపసర్పంచ్ సతీష్ కనుసన్నలలో జరిగిందని వారు ఆరోపించారు. దీనిపై పంచాయతీ పెట్టిన గ్రామస్తులు ఆయనను నిలదీశారు. ఒకనాకొన దశలో ఆయనపై దాడి చేసేందుకు సిద్ధపడగా కొంతమంది యువకులు జోక్యం చేసుకుని సముదాయించారు. ఈ సంఘటన మండలంలో చర్చనీయంగా మారింది.

వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని జలాల్‌పూర్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల కోసం ఒక్కో లబ్ధిదారు వద్ద రూ.10 వేల నుంచి 25 వేల రూపాయల వరకు వసూలు చేశారని, డబ్బు ఇవ్వని లబ్ధిదారులకు బిల్లులు అందకుండా అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పనుల పురోగతిపై ఫొటోక్యాప్చర్ చేయనివ్వటం లేదని వాపోయారు. దశల వారీగా వచ్చే బిల్లులను అడ్డుకుంటున్నారు. దాంతో ఆగ్రహం చెందిన యువకులు రెండు రోజుల క్రితం ఉపసర్పంచ్‌ను నిలదీశారు. నిరుపేద ప్రజలకు అన్యాయం చేస్తే సహించబోమని వారు హెచ్చరించారు. డబ్బులు ఇస్తేనే ఇండ్లు ఇప్పిస్తామని తమను బాహాటంగా డిమాండ్ చేస్తున్నారని పలువురు లబ్దిదారులు ఆరోపించారు. ఇదే క్రమంలో స్థానికేతరులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించారని తెలిసింది. నాలుగు సంవత్సరాల క్రితం కర్ణాటక నుండి జలాల్‌పూర్‌కు వలస వచ్చిన ఓ దంపతులకు ఇందిరమ్మ మంజూరు చేయించడమే కాకుండా దగ్గరుండి ఇల్లు నిర్మించి ఇవ్వడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. స్థానికురాలు శామ్లిబాయి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయటం కోసం తన వద్దనుండి నగదు 15 వేల రూపాయలు తీసుకున్నారని ఆరోపించారు. తన ఫోన్‌లో కాల్ రికార్డింగులు కూడా ఉన్నాయని పలువురు లబ్దిదారులు మీడియాకు చూపించారు. అదే గ్రామానికి చెందిన మరో మహిళ భవాని వేలిముద్రలు పెట్టించుకుని రూ.పదివేల రూపాయలు తీసుకున్నట్లు వాపోయారు.

**ఉపసర్పంచ్ సతీష్ వివరణ :**

గ్రామంలో చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేని కొంతమంది నాయకులు తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఉపసర్పంచ్ సతీష్ పేర్కొన్నాడు. ఇదంత రాజకీయంగా తనను అణిచివేయాలని చేస్తున్న కుట్ర అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అవినీతికి పాల్పడలేదని వివరణ ఇచ్చారు.

## సామాజిక విలువలను అర్థం చేసుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి



మేడ్చల్ జిల్లాలో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణా తరగతుల కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మనుచౌదరి,పాల్గొన్న డిఇఓ రేణుకాదేవి, ఉపాధ్యాయుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 10, ప్రభాతవార్త:** విద్యార్థుల ఆలోచన సరళిని సరైన మార్గంలో ఉండేలా ఉపాధ్యాయులు చూడాలని, సామాజిక విలువలను అర్థం చేసుకునేలా వారికి తీర్చిదిద్దాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని కూకట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణా తరగతుల కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ ఉపాధ్యాయులు పుస్తకంలోని పాఠాలు చెప్పటమే కాకుండ, విద్యార్థుల ఆలోచన సరళిని సరైన మార్గంలో ఉండేలా, విద్యార్థులను నైతికంగ, బాధ్యతాయుతంగా, సామాజిక విలువలను అర్థం

మిగతా 2లో

## ఎస్ఐఆర్ డిజిటలైజేషన్‌ను గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలి

**రంగారెడ్డి అర్బన్, జులై10, ప్రభాతవార్త:** ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సంబంధిత ఎన్నికల నమోదు అధికారులు,సహాయ ఎన్నికల నమోదు అధికారులు,జోనల్ కమిషనర్లు, తహసీల్దార్లు,మున్సిపల్ కమిషనర్లు,ఎన్నికల విభాగం అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియ పురోగతిపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో చేపడుతున్న



మిగతా 2లో

## మత్స్యకార సొసైటీకి రూ.3 లక్షలు మంజూరు

**మంత్రి శ్రీహరి చేతుల మీదుగా చెక్కు అందుకున్న వెంకటేశ్**

**ఘట్కేసర్, జులై 10, (ప్రభాతవార్త):** రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న మార్గదర్శక పథకం ద్వారా ఎన్ఎఫ్సినగర్ మత్స్య మార్కెటింగ్ పారిశ్రామిక సంఘానికి రూ. 3 లక్షలు మంజూరు అయ్యాయి. ఘట్కేసర్ డివిజన్ ఎన్ఎఫ్సినగర్ మత్స్యపారిశ్రామిక సంఘం అధ్యక్షులు మెడబోయిన వెంకటేశ్ ముదిరాజ్ ఈమేరకు శుక్రవారం రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్, భువనగిరి ఎంపీ చామల కిరణ్కుమార్రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిల చేతుల మీదుగా రూ.లక్ష చెక్కును అందుకున్నారు. కొహెడలో జరిగిన కార్యక్రమంలో మార్గదర్శక పథకం నిధులు, చేపల మార్కెటింగ్ కోసం 13 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించినట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో మత్స్య మార్కెటింగ్ సభ్యులు శ్రీరామ్ మహేందర్, కర్నాటి హనుమంత్, కర్నాటి ప్రవీణ్, శ్రీరామ్ నాగులు, ఆకుల రవి, మెడబోయిన బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేయడమే లక్ష్యం

**ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**

**కుల్కచర్ల,జులై 10 (ప్రభాతవార్త):** గ్రామాలను, మండలాలను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని మార్కెట్కమిటీలో 50 లక్షలతో కార్యాలయ భవన నిర్మాణానికి భూమి పూజచేశారు. అనంతరం భవిత సెంటర్కు రూ. 9.50 లక్షలతో నిర్మాణానికి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ భీంరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ ఆంజనేయులు,సర్పంచ్ ఆంజనేయులు,పార్టీ అధ్యక్షులు గోపాల్ నాయక్, ఆయ గ్రామాల సర్పంచులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రైతుల సంక్షేమానికి కృషి చేయాలి

**ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**



పిఎసిఎస్ చైర్మన్ ప్రమాణస్వికారంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**కుల్కచర్ల,జులై 10 ప్రభాతవార్త:** రైతుల సంక్షేమానికి కృషి చేయాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పివిఆర్ ఫంక్షన్హాల్లో ఏర్పాటు చేసిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్మరియు పాలకవర్గ ప్రమాణస్వికార కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాల్గొని నూతనంగా ఎన్నికైన పాలక వర్గాని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ భీంరెడ్డి మాట్లాడుతూ..పిఎసిఎస్ద్వారా రైతులకు మెరుగైన సేవలందించేందుకు శక్తివంచన లేకుండా పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్కమిటి చైర్మన్ ఆంజనేయులు పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, అయ గ్రామాల సర్పంచులుకార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

**సర్పంచులకు దక్కని గౌవరం....**

గ్రామాలకు ప్రథమ పౌరులుగా ఉన్న సర్పంచులకు పిఎసిఏస్ చైర్మన్ పాలకవర్గా ప్రమాణ స్వికరంలో సరైన ప్రాధాన్యత,అహ్వానాలు దక్కకపోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.పార్టీ సమాశాంలో స్థానిక ఎమెల్యేలు,ఎంపిలకు

ఇచ్చే ప్రాధాన్యంత సర్పంచులకు దక్కడం లేదని అవేదన వ్యక్తం చేశారు.మండల స్థాయి నాయకులు సరైన ప్రొటోకాల్ పాటించడం లేదని పిఎసిఏస్ చైర్మన్ పాలకవర్గా ప్రమాణ స్వికరంలో సర్పంచులకు అవమానంజరిగిందని తెలిపారు.మండల నాయకులు చేసే పోరపాట్లు, ప్రజా ప్రతినిధులకు దక్కాల్సిన గుర్తింపు, గౌరవం దక్కకుండా పోంతుందన్నారు.

## సామాజిక విలువలను అర్థం చేసుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి

(మొదటి పేజి తరువాయి)

చేసుకునేలా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు నిర్వహించటం మంచి పరిణామం అని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు కూడ ఎప్పటికపుడు అప్డేట్ కావాలని, విద్యారంగంలో వస్తున్న సాంకేతికతను ఉపాధ్యాయులు నేర్చుకుని విద్యార్థులకు నేర్పించాలని సూచించారు. దేశ పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉంటుందన్నారు.

## ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ను గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలి

(మొదటి పేజి తరువాయి)

డిజిటలైజేషన్ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని,నిర్ణీత గడువులోగా లక్ష్యాలను సాధించేలా కార్యాచరణను వేగవంతం చేయాలని సూచించారు.కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి సేకరిస్తున్న సమాచారాన్ని ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కచ్చితత్వంతో డిజిటలైజ్ చేయాలని స్పష్టం చేశారు.ప్రతి దరఖాస్తును ఎన్నికల సంఘం నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి మాత్రమే ఆన్లైన్లో నమోదు చేయాలని చెప్పారు. సమాచారం సేకరణ పూర్తైన వెంటనే డిజిటలైజేషన్ చేపట్టి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో సోమవారం నాటికి కనీసం 60 శాతం డిజిటలైజేషన్ పురోగతి సాధించేలా అధికారులు ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

### ఎడ్యుకేషన్ హబ్లో 440 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి భూమిపూజ..

(మొదటి పేజి తరువాయి)

భూమిపూజ కార్యక్రమంలో అధికారులు, కాంట్రాక్టర్ ప్రతినిధులు, నారాయణపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ్ కుమార్, కొడంగల్ ఏఎంసీ చైర్మన్ అంబయ్య గౌడ్, వైస్ చైర్మన్ వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేర్గు వెంకటయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్టీ సెల్ రవి నాయక్, వివిధ గ్రామాల సర్పంచ్ లు, నాయకులు వెంకట్రాములు గౌడ్, చంద్రయ్య, సంజీవరెడ్డి, శ్రీనివాస్, రఘుపతి, నరేందర్ రెడ్డి, మహేష్ కుమార్, రామాంజనేయులు, నర్సింహులు, శ్రీకాంత్, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు కబ్జా చేయాలని ప్రయత్నం

**-అడ్డుకున్నందుకు బెదిరింపులు**

**కీసర,జులై 10, ప్రభాతవార్త:** అహ్మద్గూడ పరిధిలోని రోడ్డును కొందరు కబ్జా చేయాలని ప్రయత్నిస్తుండగా స్థానికుడు గోవింద్సింగ్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అధికారులు ఆయన ఫిర్యాదుపై ఏలాంటి చర్యలు తీసుకోకపోగా కబ్జాదారులు గోవింద్సింగ్పై దాడి చేసే ప్రయత్నం చేశారు. దీంతో బాధితుడు గోవింద్సింగ్ కీసర పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అహ్మద్గూడ నుంచి కింద వెలిసిన కాలనీలకు వెళ్లే ప్రధాన రోడ్డును కొందరు ప్రజాప్రతినిధుల అండదండలతో కబ్జా చేయాలని ప్రయత్నించగా అడ్డుకున్నందుకు తనపై దాడి చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు కబ్జాను అడ్డుకొని తొలగించకపోతే ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని అహ్మద్గూడ వాసులు స్పష్టం చేశారు.

## గురుకుల్లో సౌకర్యాల కల్పనకు ప్రభుత్వ నిధులు

**ఘట్కేసర్, జులై 10, ప్రభాతవార్త:** ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మేడ్చల్ డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్యాదవ్ అన్నారు. ఘట్కేసర్ డివిజన్ కొండాపూర్ రోడ్డులోని గురుకుల్ జూనియర్ కళాశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులతో మాట్లాడి గురుకుల్లో సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, సౌకర్యాలపై ఆయన ఆరా తీశారు. ఘట్కేసర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క ప్రభాకర్రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మాజీ కౌన్సిలర్ కడపోల్ల మల్లేశ్లతో కలిసి తరగతితో విద్యార్థులతో కలిసి కూర్చొని సమస్యలపై చర్చించారు. కళాశాలలో అధ్యాపకుల కొరత ఉందని ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి తెలియజేయగా వజ్రేశ్యాదవ్ విద్యా అధికారులతో ఫోన్ చేసి మాట్లాడగా త్వరలోనే అధ్యాపకుల నియామకప్రక్రియ చేపడుతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. గురుకుల్ కళాశాల భవనం నిర్మాణం కోసం జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్బాబు ద్వారా రూ.1.50 కోట్లు మంజూరు చేయించామని విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన, మౌళిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

# సిసిటివి వ్యవస్థద్వారా నేరాల నియంత్రణ,ప్రజల భద్రత మరింత బలోపేతం

**చార్మినార్జోన్ డిజి ఎల్ఎస్ చౌహన్**

**పూడూరు, జులై 10, ప్రభాతవార్త :** సిసిటివి వ్యవస్థద్వారా నేరాల నియంత్రణ,ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయాలని చార్మినార్జోన్ డిజి ఎల్ఎస్ చౌహన్ పేర్కొన్నారు.రక్షణ నేత్రం కార్యక్రమంతో భాగంగా శుక్రవారం వికారాబాద్ జిల్లా పూడూరు మండలం పరిధిలోని చెన్గోముల్ పోలీస్ స్టేషన్లో 61 సిసి కెమెరాలను జిల్లా ఎస్పీ స్నేహామెహ్రాతో కలిసి ప్రారంభించారు.అనంతరం పోలీస్ స్టేషన్లోని మహిళా,పురుషుల బ్యారక్లు, రికార్డ్రూమ్, లాక్అప్,విశ్రాంతి గదులు,మాల్ఖానా,స్టేషన్ కార్యాలయ విభాగాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.స్టేషన్లో నిర్వహిస్తున్న రికార్డులు, ఎఫ్ఐఆర్లు,కేసుడైరీలు,దర్యాప్తు ఫైళ్ళు,పెండింగ్ కేసులు,స్టేషన్ రిజిస్టర్లు,ఇతర పరిపాలనా రికార్డులను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీజి మాట్లాడుతూ ప్రజలు పారదర్శకమైన,సమర్ధవంతమైన,జవాబుదారీతనంతో కూడిన పోలీస్ సేవలు అందించడమే పోలీస్శాఖ ప్రధాన లక్ష్యం అని తెలిపారు.పోలీస్ అధికారులు,సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని,ఎల్లప్పుడు నీట్ టర్న్అవుట్ను



పూడూరు మండల చెన్గోముల్ పోలీస్స్టేషన్లో ఆవరణలో మొక్కలు నటుతున్న డిఐజి ఎల్ఎస్ చౌహాన్,ఎస్పీ స్నేహమెహ్రా తదితరులు

పాటించాలని,ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై ప్రతి పోలీస్ అధికారి,సిబ్బంది తమ పరిజ్ఞానాన్ని నిరంతరం పెంపొందించుకోవాలని,సీసీటీఎన్ఎస్ 2.0లో ఎటువంటి పెండింగ్ లేకుండా అన్ని వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని,ఈ-సాక్ష్య వ్యవస్థలో కేసులకు సంబంధించిన డిజిటల్ ఆధారాలను సకాలంలో నమోదు చేయాలని ఆదేశించారు.

ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి,సమస్యలను వేగంగా పరిష్కరించే విధంగా సేవలందించాలని అన్నారు.ఐదేళ్ళ మూడు సంవత్సరాల కాలంలో ఉన్నతాధికారుల నుండి ప్రశంసలు,రివార్డులు అందుకున్న పోలీస్ అధికారులు,సిబ్బంది డిఐజి ప్రత్యేకంగా అభినందించి,అదే స్ఫూర్తితో మరింత సమర్థవంతంగా పనిచేయాలని ప్రోత్సాహించారు.తొలుత డిఐజి పోలీస్గార్డ్ ఆఫ్ఆనర్ను స్వీకరించి,పోలీస్స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటి పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు.పోలీస్ సిబ్బంది విధినిర్వహణ,సంక్షేమం ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాజేష్మీనా,ఐపిఎస్,పరిగి డిఎస్పీ శ్రీనివాస్,పరిగి సర్కిల్ ఇన్స్పెక్టర్ కొండల్రెడ్డి,డీఎస్బీ ఇన్స్పెక్టర్ నాగార్జున,చెన్గోముల్ ఎస్ఐ భరత్కుమార్రెడ్డి,ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# హోటళ్లలో పరిశుభ్రతపై అధికారుల తనిఖీలు

**ఘట్కేసర్, జులై 10, ప్రభాతవార్త:** ప్రజలకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటి కమిషనర్ అల్లూరి వాణిరెడ్డి స్పష్టం చేశారు. ఘట్కేసర్ సర్కిల్ పరిధిలో శుక్రవారం అధికారులు పలు హోటళ్లను తనిఖీ చేశారు. డీసీ వాణితో ఆధ్వర్యంలో ఫుడ్సేఫ్టీ అధికారి నీలీషా, ఎస్డబ్ల్యూఎం డిప్యూటీ ఈఈ, ఏఈఈలు సంయుక్తంగా అకస్మిక తనిఖీలు జరిపారు. తులిప్ రెస్టారెంట్, ఆర్ రాయల్ భావర్చి, పరివార్ రెస్టారెంట్, అక్షిత్స్ టాండూరి ఫ్యూజన్ దాబాలను పరిశీలించి వంటశాల పరిశుభ్రత, ఆహార పదార్థాల నాణ్యత, నిల్వ విధానం, వంటపాత్రల పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార భద్రతా ప్రమాణాల అమలుపై ఆరా తీశారు. కిచెన్ ఫ్రిడ్జ్లో నిల్వ చేసిన పదార్థాలు, కూరగాయలు, పెరుగు, పాలు ఇతర పదార్థాల నాణ్యత, స్వచ్ఛత, ప్లాస్టిక్ వాడకంను పరిశీలించారు. ఆహార భద్రతా నిబంధనలు, ఎఫ్ఎస్ఎస్ఎఐ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, పరిశుభ్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించరాదని హోటళ్ల యాజమానులకు అధికారులు సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణ



హోటల్ కిచెన్ను తనిఖీ చేస్తున్న డిసి వాణి

దృష్ట్యా ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని హోటళ్లను నిరంతరం అకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని వారు తెలిపారు.



మేడ్చల్ జిల్లాలో విద్యా సంస్థల బంద్లో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకుల దృశ్యం

## విద్యా సంస్థల బంద్ విజయవంతం

**..ఎస్ఎఫ్ఐ, వామపక్ష విద్యార్థి సంఘాలు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 10, ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్కు వామపక్ష విద్యార్థి సంఘాలు ఇచ్చిన పిలుపుతో మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లాలో విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, వామపక్ష విద్యార్థి సంఘాల పలువురు జిల్లా నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలు ముందుగానే స్వచ్ఛంధంగా బంద్ పాటించటం జరిగింది. తెలంగాణ విద్యాసంస్థల యాజమాన్యాలు, కరస్పాండెంట్లు, ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, ఉపాధ్యాయులకు, పేరంట్స్కు, విద్యార్థులకు బంద్కు సహకరించినందుకు ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ వారు దన్యవాదాలు తెలిపారు. జిల్లాలో విద్యాసంస్థల బంద్ పూర్తిగ విజయవంతమైందని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు.

### కెజి నుంచి పిజి వరకు విద్యాసంస్థల బంద్ విజయవంతం

**ఘట్కేసర్, జులై 10, ప్రభాతవార్త:** విద్యారంగ సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ శుక్రవారం నిర్వహించిన కెజి నుంచి పిజి వరకు విద్యాసంస్థల బంద్ విజయవంతం అయ్యిందని ఎఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండి.అన్వర్ పేర్కొన్నారు. ఘట్కేసర్ సర్కిల్ పరిధిలో బంద్ పాటించకుండా అక్కడక్కడ తెరచి ఉన్న పాఠశాలలు, కళాశాలలను వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు నినాదాలు చేస్తూ వచ్చి మూసి వేయించారు. ఘట్కేసర్, కొండాపూర్, ఎదులాబాద్, ఘణాపూర్, అవుషాపూర్ తదితర చోట్ల నాయకులు విద్యాసంస్థల బంద్ను పర్యవేక్షించారు. ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు హరీష్, జిల్లా నాయకులు కృష్ణ, శ్రీకాంత్, సాయి, కిషోర్, వినయ్, అకాష్, ప్రశాంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**కొడంగల్,జులై 10,ప్రభాతవార్త:**

విద్యారంగంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తు భారత విద్యార్ది ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ),వామపక్ష విద్యార్ది సంఘాల పిలుపుతో నిర్వహించిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్దల బంద్ విజయవంతమైందని కొడంగల్ నియోజకవర్గ ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు అనిల్కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రేస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు,గురుకులాలు సరైన మౌలిక వసతులు లేక శిధిల స్దితిలో కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.వెంటనే అన్ని విద్యా సంస్దలకు పక్కా భవనాలు నిర్మించాల్సిన అవసరం ఉందని,ప్రభుత్వ పాఠశాలల సంఖ్యను తగ్గించే ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ,డీఈఓ,లెక్కటరర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని,ప్రైవేట్ కార్పోరేట్ విద్యాసంస్దల దోపిడిని అరికట్టేందుకు కఠినమైన ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఎన్ఈపీ 2020ను తెలంగాణాలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మాణం చేయాలని,టెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద ఉన్న రూ.250కోట్ల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే రానున్న కాలంలో అనేక ఉద్యమ కార్యక్రమాలను చేపట్టేందుకు వెనుకాడేదిలేదని పేర్కొన్నారు.అ కార్యక్రమంలో నాయకులు శ్రీను,శ్రీకాంత్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతం

**షాబాద్, జులై 10, ప్రభాతవార్త :** విద్యారంగ సమస్యల పరిష్కారం, పెండింగ్ స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కల్పన తదితర డిమాండ్లతో వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు, షాబాద్ మండల్ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంత మైంది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, పీడీఎస్యూ నాయకులు, షాబాద్ మండల్ కమిటీ నాయకులు, విద్యా ర్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్ ,కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి: ఎంపీ

**ఘట్కేసర్, జులై 10, ప్రభాతవార్త:** ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఘట్కేసర్ డివిజన్ కొండాపూర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శుక్రవారం శ్రీశ్రీనివాస మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిని ఆయన రిబ్బిన్ కత్తిరించి ప్రారంభించారు. సామాన్య ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన, ఆధునిక వైద్య సేవలు అందించడం ప్రతి వైద్య సంస్థ బాధ్యతని రైల్వేగేటు ఇవతల ఉన్న బాలాజీనగర్, ఇడబ్ల్యుఎస్కాలనీ, మేడపాటినగర్, కొండాపూర్ తదితర పాంతాల ప్రజలకు సమీపంలో



ఒకే చోట వివిధ విభాగాల వైద్య సేవలు ఉండేలా ఆసుపత్రి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మేడ్చల్ డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్యాదవ్, సీఎంఆర్ హెల్త్సిటి చైర్మన్ డాక్టర్ భద్రారెడ్డిలు విచ్చేసి రిబ్బన్ కత్తిరించి పలు విభాగాలను ప్రారంభించారు. ఈకార్యక్రమంలలో మాజీ ఎంపిపిలు బండారి శ్రీనివాస్గౌడ్, ఏనుగు సుదర్శన్రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, కీసరగుట్ట డైరక్టర్ సగ్గు అనిత శ్రీనివాస్, మాజీ ఎంపిటిసిలు రేసు లక్ష్మారెడ్డి, మేకల నర్సింగ్రావు, బేతాల నర్సింగ్రావు, మాజీ కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్రెడ్డి, బండారి అంజనేయులు, బర్ల శశికళ దేవేందర్, బిజెవైఎం అధ్యక్షులు కొమ్మిడి విక్రాంత్రెడ్డి, నాయకులు చందుపట్ల లక్ష్మారెడ్డి, బొక్క విష్ణువర్ధన్రెడ్డి, పాటి మహిపాల్రెడ్డి, పల్లె విజయ్గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా ఎబివిపి**

**శంషాబాద్ జులై 10, ప్రభాతవార్త :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) శంషాబాద్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ విద్యార్థి దినోత్సవం మరియు 78వ ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు.శుక్రవారం శంషాబాద్లోని టాప్ బేకరీ చౌరస్తా నుంచి ఆర్బీ నగర్ గ్రౌండ్ వరకు వందలాది మంది విద్యార్థులు, కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించి,ఏబీవీపీ జెండాను ఆవిష్కరించారు. ర్యాలీలో దేశభక్తి నినాదాలు, విద్యార్థి చైతన్యాన్ని ప్రతిబింబించే నినాదాలతో శంషాబాద్ పట్టణం మార్మోగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏబీవీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. ఎస్.కరుణాకర్ మాట్లాడుతూ ..1949 జూలై 9న ఆవిర్భవించిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా ఎదిగి దేశవ్యాప్తంగా కోట్లాది మంది విద్యార్థులను చైతన్యవంతం చేస్తోందన్నారు. గత ..78 సంవత్సరాలుగా.. విద్యార్థుల హక్కుల పరిరక్షణ, నాణ్యమైన విద్య కోసం ఉద్యమాలు, జాతీయ పునర్నిర్మాణం, సామాజిక సేవ, నాయకత్వ వికాసం వంటి రంగాల్లో ఏబీవీపీ విశేష సేవలు అందిస్తోందని తెలిపారు.

## కస్తూర్బాగాంధీ పాఠశాలలో నాన్టీచింగ్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

**మండల విద్యాధికారి చంద్రప్ప**

**కోట్పల్లి, జులై 10,ప్రభాతవార్త:** కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ), కోట్పల్లి, వికారాబాద్ జిలా కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో నాన్టీచింగ్ పోస్టులకు కాట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయుటకు అర్హత కలిగిన వారు కోట్పల్లి మండలానికి చెందిన స్థానిక మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని మండల విద్యాధికారి చంద్రప్ప తెలిపారు. ఈఖాళీల వివరాలు 1.హెడ్ కుక్ - 01 పోస్టు విద్యార్హత: 10వ తరగతి ఉత్తీర్ణత మరియు అధిక సంఖ్యలో వంట చేసిన అనుభవం. 2. డ్రై స్వీపర్ - 01 పోస్టు విద్యార్హత: 7వ తరగతి ఉత్తీర్ణత. 3. వెట్ స్వీపర్ - 01 పోస్టు విద్యార్హత: 7వ తరగతి ఉత్తీర్ణత. సాధారణ నిబంధనలు కోట్పల్లి మండలానికి చెందిన స్థానిక మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. అభ్యర్థుల వయస్సు 25 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలి. ప్రభుత్వం నిర్దేశించిన అర్హతలు, విద్యార్హతలు మరియు ఇతర నిబంధనలను తప్పని సరిగా పాటించాలి. ఎంపిక ప్రక్రియ ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం నిర్వహించబడుతుందన్నారు. దరఖాస్తుతో జతపరచవలసిన ధ్రువపత్రాలు విద్యార్హత సర్టిఫికెట్లు (7వ తరగతి 10వ తరగతి - పోస్టుకు అనుగుణంగా ఒరిజినల్ మరియు జిరాక్స్ ప్రతులు కుల ధ్రువీకరణ పత్రం ఆధార్ కార్డు నివాస ధ్రువీకరణ పత్రం బోనాఫైడ్ స్థానికత ధ్రువీకరణ పత్రం రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలుపై అర్హతలు కలిగిన మహిళా అభ్యర్థులు నిర్ణీత గడువులోగా తమ దరఖాస్తులను క్రింది చిరునామాలో సమర్పించగలన్నారు. దరఖాస్తులు సమర్పించవలసిన స్థలం ప్రత్యేక అధికారి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం కేజీబీవీ పాఠశాలలో దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ15 జూలై 2026, సాయంత్రం 4.00 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చాని వారు పేర్కొన్నారు.

### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**కొడంగల్ రూరల్, జులై 10 (ప్రభాతవార్త):** వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యురాలు బుష్రఫాతీమా అన్నారు. శుక్రవారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని జులై వాడలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా పలు జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది వెంకటేశ్వర్లు, పకీరప్ప, అర్జున్, మణిమాల, మధు సూదన్రెడ్డి, ఏఎన్ఎం చంద్రకళ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి**

**గ్రామ సర్పంచ్ శ్రీనివాస్**



వైద్యపరీక్షలు చేయించుకుంటున్న సర్పంచ్ శ్రీనివాస్,వైద్యబృందం

**మోమిన్పేట్, జులై 10. ప్రభాతవార్త:** మారుమూల గ్రామాలలో కార్పొరేట్ ఆసుపత్రులు నిర్వహించే ఉచిత వైద్య శిభిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వెల్చాల్ గ్రామ సర్పంచ్ కావలి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మోమిన్పట్ మండల పరిధిలోని వెల్చాల్ గ్రామంలో శుక్రవారం స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ బాచుపల్లికి చెందిన మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆసుపత్రి వారు గ్రామంలో ప్రతి వ్యాదికి సంభందించి వైద్య పరిక్షలు నిర్వహిచి అవసరమైన వారికి మందులు కూడా ఉచితంగా పంపిణి చేశారు. అత్యవసరమైనవారికి సంబంధిత ఆసుపత్రులకు రెఫర్ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతు మనలాంటి మారుమూల గ్రామాల ప్రజలకు ఉచిత వైద్య పరిక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేయడం మన గ్రామస్తుల అదృష్టం అని అన్నారు. నేటి ఈ ఉచిత వైద్య శిబిరంలో 50, మంది ఓపీలు, ఎల్పి 15, మందికి గాను పరిక్షలు నిర్వహించడం జరిగిందని ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రమేష్, స్థానిక వార్డు సభ్యులు, మాజీ ఎంపిటీసి సభ్యులు వనమాల నర్సింహ్మారెడ్డి, సంతోష్రెడ్డి, వైద్య నిపుణులు డాక్టర్, విష్ణుప్రియ, డాక్టం, భార్గవి వైద్యసిబ్బంది ,గ్రామస్తుఉలు తదితరులు పాల్గొన్నారు.



(మొదటి పేజి తరువాయి)

..ప్రజల రక్షణలో పోలీసులు విధిగా భాద్యతలను నిర్వహించాలన్నారు.పారదర్శకంగా,సమర్థవంతంగా సేవలను అందించాలని అన్నారు.. రోడ్డు ప్రమాదాల నివారణ, విజిబుల్ పోలీసింగ్, నిఘా పెట్రోలింగ్, కమ్యూనిటీ పోలీసింగ్కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నేరాల నియంత్రణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించాలని, ముఖ్యంగా

# ప్రజలకు జవాబుదారీగా పోలీసు సేవలందించాలి

సిసిటిఎన్ఎస్ ఈసాక్ష్య,డిజిటల్ ఫోరెన్సిక్స్, సైబర్ దర్యాప్తు, సోషల్ మీడియా మానిటరింగ్ వంటి పలు అంశాల్లో ప్రతి పోలీస్ అధికారి నైపుణ్యం పెంచుకోవాలని ఆదేశించారు.పెండింగ్ కేసులను సకాలంలో పూర్తి చేయడమే లక్ష్యంగా పని చేస్తూ, నేరస్తుల కంటే ఒక అడుగు ముందుండే విధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని పోలీసులకు సూచించారు.మాదక ద్రవ్యాల నిర్మూలనకై నిఘా పటిష్టం చేయాలన్నారు.. డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియంత్రణ, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిరంతర నిఘా కొనసాగించి నేరాలను నియంత్రంచే విధంగా పనిచేయాలన్నారు.. మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, సమస్యలను వేగంగా పరిష్కరించే విధంగా ప్రయత్నించాలని పేర్కొన్నారు..ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలు, రివార్డులు అందుకున్న పోలీస్ అధికారులు, సిబ్బందిని డీఐజీ చౌహాన్ ప్రత్యేకంగా అభినందించారు...అదే స్ఫూర్తితో మరింత సమర్థవంతంగా పనిచేసి జిల్లా పోలీస్ శాఖకు మరింత మంచి పేరు తీసుకురావాలని ప్రోత్సహించారు..పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెంగోముల్ పోలీస్ స్టేషన్, పరిగి సర్కిల్ కార్యాలయ ఆవరణల్లో డిఐజి చౌహాన్ , ఎస్పి స్నేహ మెహ్రా మొక్కలు నాటారు...వికారాబాద్ రక్షణ నేత్రం కార్యక్రమంలో భాగంగా పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో 110 సిసి కెమెరాలు , చెంగో ముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 61 సిసి కెమెరాలను ప్రారంభించారు. అనంతరం పోలీస్ స్టేషన్లలోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ల పనితీరును పరిశీలించి, సీసీటీవీ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించి నేరాల నియంత్రణ, ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ రాజేశ్ మీనా , జిల్లా డిసిఆర్బి డిఎస్పి జానయ్య, డిటిసి డిఎస్పి శ్రీనివాస్, వికారాబాద్ డిఎస్పి అంజయ్య, పరిగి డీఎస్పీ శ్రీనివాస్ , డిఏఆర్ డిఎస్పి వీరేశ్ , అధికారులు ,ఇన్స్పెక్టర్ లు, ఆర్ఐ లు, ఎస్ఐ లు,ఆర్ఎస్ఐ లు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటు నమోదులో చురుకుగా పాల్గొనండి

**మొయినాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ షాబాద్ సోనియా దర్శన్**

**మొయినాబాద్, జులై 10, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఓటరు నమోదు (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కును పరిరక్షి ంచు కోవాలని మొయినాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ షాబాద్ సోనియా దర్శన్ పిలుపునిచ్చారు. గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని కోరారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతతో పాటు ఇప్పటి వరకు ఓటు నమోదు చేసుకోని అర్హులైన వారందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె సూచించారు. అలాగే ఓటరు జాబితాలో పేర్లు, చిరునామా, వయస్సు లేదా ఇతర వివరాల్లో ఏవైనా తప్పులు ఉన్నట్లయితే వాటిని కూడా ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా సరిచేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వం నియమించిన బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌ఓలు) వద్దకు వెళ్లి సంబంధిత దరఖాస్తు ఫారాలను తీసుకొని, అవసరమైన వివరాలను పూర్తిగా నమోదు చేసి, నిర్దేశించిన గడువులోపు సమర్పించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి కుటుంబం తమ కుటుంబ సభ్యులందరి ఓటరు వివరాలను ఒకసారి పరిశీలించి అవసరమైతే సవరణలు చేయించుకోవాలని సూచించారు. ప్రజలందరూ ఓటు నమోదు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని నిరక్ష ్యం చేయకుండా వినియోగించుకోవాలని షాబాద్ సోనియా దర్శన్ కోరారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఎల్‌ఓలతో పాటు ప్రజలు కూడా సమన్వయంతో పనిచేస్తే ఓటరు నమోదు కార్యక్రమం విజయవంతమవుతుందని ఆమె తెలిపారు

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై తహసీల్దార్ సమీక్ష



**మాడ్గుల, జులై 10, ప్రభాతవార్త:** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం పురోగతిపై మాడ్గుల మండల తహసీల్దార్ వినయ్ సాగర్ శుక్రవారం మండల కేంద్రంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌ఓలు), బూత్ లెవల్ సూపర్‌వైజర్లు, ఎన్నికల ప్రక్రియలో భాగమైన సంబంధిత అధికారులతో పోలింగ్ స్టేషన్ల వారీగా నమోదవుతున్న పురోగతిని పరిశీలించారు. ఇంటింటి సర్వే, ఫారాల స్వీకరణ, ఓటరు వివరాల ధృవీకరణ, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, తొలగింపులు వంటి అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ ప్రతి అర్హులైన ఓటరును గుర్తించి, ఎలాంటి పొరపాటకు తావులేకుండా పారదర్శకంగా, నాణ్యతతో కూడిన ఓటరు జాబితాను సిద్ధం చేయాలని తహసీల్దార్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో బీఎల్‌ఓలు ప్రజలతో సమన్వయం పెంచుకుని ఇంటింటికీ వెళ్లి పూర్తి వివరాలను సేకరించాలని, ప్రతి రోజు నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, అవసరమైన దరఖాస్తులను సకాలంలో స్వీకరించి, వాటిని నిబంధనల ప్రకారం పరిశీలించి నమోదు చేయాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి, ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోపు అన్ని పనులను పూర్తి చేయాలని అధికారులను తహసీల్దార్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో మండల స్థాయి అధికారులు, బీఎల్‌ఓలు, బీఎల్‌ఓ సూపర్‌వైజర్లు, ఎన్నికల విభాగానికి చెందిన సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

**ఓటర్ల అందరి భాగస్వామ్యంతోనే**

## ఎస్ఆర్ఐ కార్యక్రమం విజయవంతం

**కేశంపేట, జులై 10, ప్రభాతవార్త :**

ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమానికి అర్హత కలిగిన ప్రతి ఓటరు తప్పనిసరిగా సహకరించాలని ఓటర్ల అందరి భాగస్వాగతంతోనే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల అధ్యక్షుడు అనుమగల్ల రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం కేశంపేట మండలంలోని పోమాల్‌పల్లి గ్రామంలో భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామస్థులకు ఎస్ఐఆర్ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్, మాజీ సర్పంచ్ కృష్ణయ్య యాదవ్, బీఎల్‌ఓ భాగ్యమ్మ, బుక్ కీపర్ మంగమ్మ గ్రామ ప్రజలకు ఎస్ఐఆర్ కార్యక్రమం ఉద్దేశ్యాన్ని వివరించారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ ఓటరు వివరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపులు ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేసి, ఎన్నికల సంఘం సూచించిన గణన ఫారాన్ని పూర్తిగా నింపి సమర్పించాలని సూచించారు. గ్రామంలో నివసిస్తున్న ప్రతి అర్హత కలిగిన ఓటరు ఈ కార్యక్రమంలో భాగస్వామి కావాలని, సరైన వివరాలతో ఫారాలను సమర్పించడం ద్వారా తప్పులు లేని, పారదర్శకమైన ఓటరు జాబితా తయారీలో సహకరించాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఓటరు భాగస్వామ్యం ఎంతో కీలకమని తెలిపారు. అనుమగల్ల రమేష్ మాట్లాడుతూ, ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రతి కుటుంబం ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును పరిరక్షి ంచుకోవాలని పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరూ గణన ఫారాన్ని నింపి సంబంధిత అధికారులకు అందజేయాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింలు, చంద్రయ్య, మహేష్, మల్లేష్, భరత్, శ్రీకాంత్, అనిల్, వినయ్, యల్లయ్య, మధు, వెంకటయ్య, యాదమ్మ, లింగమ్మ, సావిత్రి, యువకులు, మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సర్‌ను విజయవంతం చేయాలి



గ్రామస్తులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్

**జిల్లెడు చౌదరిగూడ, జులై 10, ప్రభాతవార్త:** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎన్. చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం జిల్లేడు చౌదరిగూడెం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక అవగాహన, సమీక్షా కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్వేతా చంద్రబాబుగౌడ్, డిప్యూటీ సర్పంచ్ హాజర్ ఆలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ప్రధాన లక్ష ్యమని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు సేకరిస్తున్నందున ప్రజలందరూ పూర్తి సహకారం అందించాలని కోరారు. కొత్తగా ఓటరు నమోదు, వివరాల సవరణ, మార్పులు, చేర్పులకు ఈ కార్యక్రమం ద్వార మంచి అవకాశమని పేర్కొన్నారు. గ్రామాల్లో నిరక్షరాస్యులకు ఫారాలు నింపడంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు సహకరించాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ఓటరు జాబితాలో ఎలాంటి లోపాలు లేకుండా పారదర్శకంగా ఈ ప్రక్రియ పూర్తయ్యేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకట నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణరెడ్డి, ఎజాస్ అలీ, చంద్రబాబు గౌడ్, దామోదర్, సర్పంచ్ రామచంద్రయ్య, వార్డు సభ్యులు అన్వర్, రమేష్, అస్లంపాషా, చెన్నప్ప, తదితరులు పాల్గొన్నారు.

# కాలువలను కబ్జా చేస్తే సహించేది లేదు



నందిగామలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి జాతీయ పోలీసు బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు.

**జల వనరులను కాపాడితేనే మానవ మనుగడ**

**మరుగున పడిన పాటు కాలువలను పునరుద్ధరించాలి**

**టిడిపి పోలీస్ బ్యూరో సభ్యులు , మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు**

**నందిగామ, జులై 10, ప్రభాతవార్త :** ప్రకృతిలో జల వనరులను కాపాడితేనే మానవ, జంతు, పశుపక్షాదుల మనుగడ సాధ్యమని టిడిపి జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు అన్నారు. శుక్రవారం నందిగామ మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షపు నీరు పారే పాటు కాలువలు, కుంటలను, చెక్ డ్యాములు , చెరువులను కబ్జా చేస్తే సహించేది లేదని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాటు కాలువకు సెట్ బ్యాక్ సుమారు 9 మీటర్లు ఉండాలని, నందిగామ శివార్లో సర్వేనెంబర్ 287 ప్రభుత్వ భూమిలో పారే పాటు కాలువపై నిబంధనలకు విరుద్ధంగా కెమికల్ పరిశ్రమ కట్టడాలు నిర్మించడం దారుణమన్నారు. దీనిపై వెంటనే ఇరిగేషన్ అధికారులు స్పందించి అక్రమ కట్టడాలను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ హయాంలో జన్మభూమి కార్యక్రమంలో చెరువులు, పాటు కాలువలు , చెక్ డ్యాములు పునరుద్ధరణకు నోచుకున్నాయన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, నక్షబాటను, ప్రభుత్వ భూములతో పాటు కాలువలు ఆక్రమించడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశ్రమలు రావడం స్వాగతించింది కానీ కొన్ని కెమికల్ పరిశ్రమలు జనవాసాలకు దూరంగా ఉండటమే మంచిది అన్నారు. పరిశ్రమలు వదిలే కలుషిత రసాయని జలాలు భూగర్భ జలం లోకి అడుగంటి తాగునీటికి సాగునీటికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, పచ్చని పైరు పంటలు నాశనం అవుతున్నాయని విచారం వ్యక్తం చేశారు. అంతకుముందు గూడూరు శివారులో ఫిరంగి కాలువను పరిశీలించి వచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు జిల్లెల్ల బాల్ రెడ్డి, తుమ్మల నరసింహులు తదితరులున్నారు.

# మోడల్ స్కూల్ మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా



ఆందోళన వ్యక్తం చేస్తున్న మోడల్ స్కూల్ మధ్యాహ్న భోజన పథకం సిబ్బంది

**యాచారం, జులై10, ప్రభాతవార్త:**

అక్రమంగా మధ్యాహ్న భోజన కార్మికులను తొలగిస్తున్న తెలంగాణ మోడల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ లావణ్య పై చర్యలు తీసుకోవాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షురాలు స్వయ్యాచారం మండలంలో తెలంగాణ మోడల్ హైస్కూల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులను అక్రమంగా తొలగిస్తున్నారని స్కూల్ ముందు ధర్నా చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. స్కూలు టీచర్ ,22 సంవత్సరాలు నుండి మధ్యాహ్నం భోజనంలో పనిచేస్తున్న కార్మికులను చాలా వేధిస్తూ అక్రమాలకు పాల్పడుతిన్నారని ఆరోపించారు. అనేక ఒత్తిడీలు తెచ్చి కార్మికులపై పోలీసు కేసులు పెడతా అని బెదిరిస్తా ఉన్నరని, మధ్యాహ్న భోజన కార్మికులు చాలీచాలని వేతనంతో ఈరోజు స్కూల్లో విద్యార్థులకు వంట వడ్డిస్తా ఉన్నారు, కానీ ఇక్కడ మాత్రము టీచరు అవినీతి పాల్పడుతూ, ఈ మధ్యాహ్న భోజన కార్మికులను తీసివేసి కొత్త కార్మికులను పెట్టుకొని పర్సంటేజీ ఇస్తారని మాట్లాడుకొని వచ్చిన మెనూ మొత్తం తీసుకుని అవినీతికి పాల్పడుతూ ఉన్నారని ఆరోపించారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నామనీ, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు గురించి అడగగా వాళ్లను అక్రమంగా ఎందుకు తీసి వేస్తున్నారని వారిని అడిగితే వంట బాగా చేస్తలేరు పేర్కొన్నారు. కొత్త వాళ్లను పెడతున్నామని ఎమ్మెల్యేకు చెప్పినా కలెక్టర్ కు చెప్పినా నేను ఎవరికీ భయపడనని ధీమాతో ఉపాధ్యాయురాలు వ్యవహరించినట్లు ఆరోపించారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి మా సమస్యలు పరిష్కరించి సంబంధిత ఉపాధ్యాయులను ఇక్కడి నుంచి సస్పెండ్ చేయాలని కోరారు. అదేవిధంగా కార్మికులను ఎందుకు తీసేసినారని అడుగుతే టీచర్లు యాదగిరి ,ప్రవీణ్ మా మీద దుర్భాషించి కొట్టడానికి రావడం జరిగింది, వెంటనే వీళ్లపై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాము

. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం యాచారం మండల అధ్యక్ష కార్యదర్శులు నరేందర్, పద్మ, జిల్లా నాయకురాలు శిరీష సరిత కల్పన రాధా యాదమ్మ మాధవి కళమ్మ పద్మ ఎస్ఎఫ్ఐ నాయకులు భాస్కర్ గణేష్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## శని, ఆదివారాల్లో అందుబాటులో ఎస్ఆర్ఐ

**జిల్లెడు చౌదరిగూడ, జులై 10, ప్రభాతవార్త:** భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో గ్రామాల్లో నిర్వహిస్తున్న ఓటరు జాబిత సవరణ కార్యక్రమం శని, ఆదివారాల్లో కూడ కొనసాగుతుందని తహసీల్దారు జగదీశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాలలో గల ఓటర్లు తమ వివరాలను సంబంధిత బిఎల్‌ఓలకు అందజేయాలని సూచించారు. సంబంధిత అధికారులు ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి ఓటరు జాబితలో పాల్గొనే విదంగ చూడాలని తెలిపారు. అలాగే ప్రజా ప్రతినిధులు, అన్ని పార్టీల నాయకులు ఓటరు జాబిత సవరణపై అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.

## ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు ఉండాలి

**దుద్యాల్, జులై 10, ప్రభాతవార్త:**

ప్రత్యేక ఓటర్ల సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా బీఎల్‌ఏలు చిత్తశుద్ధితో పని చేయాలని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సూచించారు. శుక్రవారం దుద్యాల్ మండల కేంద్రంలో పార్టీ ముఖ్య నాయకులు, బీఎల్‌ఏలతో నిర్వహించిన సమావేశంలో ఆయన ఓటర్ల నమోదు ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు.

మండలంలో 21 వేలకుపైగా ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు కేవలం 16 శాతం మాత్రమే ఆన్‌లైన్ నమోదు పూర్తయిందని పేర్కొన్నారు. ఈ నెల 15లోపు నమోదు ప్రక్రియను పూర్తిచేయాలని, ప్రతి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి అర్హులైన ఓటర్ల దరఖాస్తులను నింపించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. హైదరాబాద్, ముంబై తదితర ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్లను కూడా సంప్రదించి వారి పేర్లు స్థానిక ఓటరు జాబితాలో కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేసిన ఆయన, రైతులకు నాణ్యమైన 24 గంటల ఉచిత విద్యుత్ అందడం లేదని ఆరోపించారు. సన్న వడ్లకు ప్రకటించిన రూ.500 బోనస్, రైతుబంధు, రూ.4 వేల పింఛన్, కళ్యాణలక్ష్మి ్మ కింద తులం బంగారం వంటి హామీలు ఇప్పటికీ అమలు కాలేదని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారానే కొడంగల్ ప్రాంతానికి శాశ్వతంగా సాగు, తాగునీరు అందుతుందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టు పనులను దాదాపు పూర్తి చేసిందని పేర్కొన్నారు. తుంగభద్ర జలాల పరిరక్షణ, ఆర్డీఎస్ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

విఫలమైందని ఆరోపించారు.

సమావేశంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ తాలూకా యూత్ అధ్యక్షుడు నరేష్ గౌడ్, మహిళా నాయకురాలు కవిత, నాయకులు రమేష్, సురేష్ రాజ్, బిఎల్ఏ లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఎస్ఐఆర్

**కొడంగల్ రూరల్, జులై 10 (ప్రభాతవార్త):** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కొనసాగుతోంది. కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 12 వార్డుల్లో బీఎల్‌వోలు, బీఎల్ఏలు ఓటరు నమోదుపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో ఎన్యుమరేషన్ ఫారాలు అందించి వివరాల సేకరణతో పూర్తి చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. అర్హులైన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ప్రజా స్వామ్యంలో ఓటు వజ్రయుధం లాంటిదని, ఎస్ఐఆర్‌ను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది



5వ వార్డులో రూ.36 లక్షలతో అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

**షాద్‌నగర్, జులై 10, ప్రభాతవార్త:** పట్టణ ప్రణాళిక అభివృద్ధిలో భాగంగా షాద్‌నగర్ మున్సిపాలిటీ 5వ వార్డులోని చౌదమ్మ గుట్ట ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణలో రూ.36 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పట్టణంలో పారిశుద్ధ్య సమస్యల పరిష్కారంతో పాటు ఆధునిక మౌలిక వసతుల కల్పన కోసం దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన జీవన వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి, మున్సిపల్ ఏఈ సాయి కిరణ్, నరేష్, కౌన్సిలర్ కొప్పినూరు ప్రవీణ్, రాజు నాయక్, మురళీమోహన్ (అప్పి), అనిల్ కుమార్, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖదీర్, లతా శ్రీశైలం గౌడ్, సాదిక్, కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, రవికుమార్ గుప్తా, సర్పంచ్ చందు నాయక్, మహబూబ్, రవితేజ, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతం చేయడమే లక్ష్యంగా అహర్నిశలు పనిచేస్తా

**ఘట్‌కేసర్ రూరల్, జులై 10, ప్రభాతవార్త :** పోచారం డివిజన్ 8 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడమే కాకుండా రాబోయే ఎన్నికల్లో పార్టీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పని చేస్తానని అందుకు



సమావేశానికి హాజరైన కాంగ్రెస్ కార్యకర్తలు.



పోచారం డివిజన్ 8 కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న పార్టీ నూతన అధ్యక్షుడు క్రర రాజేశ్.

కార్యకర్తల మద్దతు ఉండాలని పార్టీ డివిజన్ నూతన అధ్యక్షుడు క్రర రాజేశ్ అన్నారు. పోచారం డివిజన్ పరిధిలోని కొర్రెముల చెర్కు బాలయ్య గార్డెన్‌లో శుక్రవారం పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నూతన అధ్యక్షుడు క్రర రాజేశ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన సంక్షేమ అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందేలా చేయడమే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఎజెండా ఉండాలని అన్నారు. వార్డులో ఎక్కడ సమస్యలున్నా వాటిని పార్టీ కార్యకర్తలు తన దృష్టికి తెచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. తాను రాజకీయంగా ఎన్నో అటుపోట్లను ఎదుర్కొన్నానని ఏ పార్టీలో ఉన్నా ఆపార్టీకి మండల అధ్యక్షుడిగా ఐదు సార్లు చేశానని అన్నారు. పార్టీ కార్యకర్తలకు నిత్యం అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు.

ఈ వార్డులో పార్టీని బలోపేతం చేయడంతో పాటు రాబోయే మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో పార్టీ టిక్కెట్టు ఎవరికి వచ్చినా గేలుపే లక్ష్యంగా తన కార్యాచరణ ఉంటుందని అన్నారు. ఇక నుండి పార్టీ కొరకు తన పూర్తి సమయం కేటాయిస్తానని ఎక్కడ సమస్య ఉన్నా పార్టీ కార్యకర్తలు తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనలు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అండదండలతో పార్టీని బలోపేతం చేస్తానని అన్నారు. చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన క్రర రాజేశ్‌ను మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డికి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సినీయర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ క్రర జంగమ్మ, మాజీ సర్పంచ్ చిన్న నర్సింహులు గౌడ్, మాజీ డైరక్టర్ కొంతం శంకర్ రెడ్డి, పి. ప్రభాకర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ బాలగోని వెంకటేశ్ గౌడ్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు ఏర్ర రాజు, వెంకటేశ్, క్రర అశోక్, దేవేందర్ ముదిరాజ్, సారగల్ల రమేశ్ ముదిరాజ్, సిద్దగోని నర్సింహులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లి చెల్లి జ్ఞాపకార్థంగా విద్యార్థులకు ప్లేట్లు, వాటర్ బాటిల్స్ పంపిణీ

**కేశంపేట, జులై 10, ప్రభాతవార్త :**

జన్మనిచ్చిన తల్లి హంసమ్మ, తోడబుట్టిన చెల్లి చిట్టి జ్ఞాపకార్థంగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు శుక్రవారం వాటర్ బాటిళ్లు, స్కూల్ బ్యాగులను అందజేసిన పోలేపోవు అనిల్. చిన్న వయసులోనే జన్మనిచ్చిన తల్లి తోడబుట్టిన చెల్లిపై ఉన్న మమకారంతో చేస్తున్నట్టువంటి సేవలు అభినందనీయమని అనిల్ ను అభినందించిన కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల అధ్యక్షుడు అనుమ గల్లా రమేష్. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పోమాల్‌పల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు పోలేపోగు అనిల్ తన జన్మదినాన్ని అత్యంత నిరాడంబరంగా, సేవా భావంతో జరుపుకుంటూ తన అమ్మ పోలేపోగు హంసమ్మ , చెల్లి చిట్టి పవిత్ర జ్ఞాపకార్థంగా గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు మరియు వాటర్ బాటిల్స్, బ్యాగులు పంపిణీ చేయడం మంచి పరిణామం అన్నారు. అనంతరం అనిల్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, సమాజానికి ఉపయోగపడే విధంగా చిన్నారుల కోసం సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప ఆలోచన అని రమేష్ అన్నారు. విద్యార్థులకు అవసరమైన వస్తువులను అందించడం ద్వారా వారి చదువుపై ఆసక్తిని పెంపొందించడమే కాకుండా, సేవా దృక్పథాన్ని సమాజానికి చాటిచెప్పిన పోలేపోగు అనిల్ ను ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందని రమేష్ అన్నారు. మనం కోల్పోయిన వారి జ్ఞాపకాలను కన్నీటితో కాకుండా, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల ద్వారా చిరస్మరణీయంగా నిలబెట్టడం ఎంతో గొప్ప విషయం అని ఆయన పేర్కొన్నారువిద్యార్థుల ముఖాల్లో చిరునవ్వులు నింపే ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తృతంగా కొనసాగాలని, గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల విద్యాభివృద్ధికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజ సేవలో యువత భాగస్వామ్యం పెరిగితే గ్రామాల అభివృద్ధి వేగవంతమవుతుందని, సేవా కార్యక్రమాలే నిజమైన నాయకత్వానికి నిదర్శనమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ స్రవంతి మేడం, నర్సింలు, మహేష్, మల్లేష్, శ్రీకాంత్, కరుణాకర్, మహి, భరత్, పెరుమాళ్ల శ్రీకాంత్, వెంకటయ్య, లింగమ్మ, ఎల్లయ్య, బాలమణి, యాదమ్మ, సావిత్రి వినయ్, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా ముత్యాల వెంకటరెడ్డి




ముత్యాల వెంకటరెడ్డిని సన్మానిస్తున్న మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**యాచారం, జులై 10, ప్రభాతవార్త:**

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా యాచారం మండల పరిధిలోని నానక్ నగర్ గ్రామానికి చెందిన ముత్యాల వెంకటరెడ్డి నియమితులయ్యారు. ఆయన నియామకాన్ని పురస్కరించుకొని యాచారం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మస్కు నరసింహ ఆధ్వర్యంలో వెంకటరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి ముత్యాల వెంకటరెడ్డి చేసిన కృషిని అభినందించారు. రాబోయే రోజుల్లో ఆయన నాయకత్వంలో పార్టీ మరిన్ని విజయాలు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గులాం అక్బర్, ముచ్చర్ల సంపత్, లిక్కి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీ ్మపతి గౌడ్, లక్ష్మా రెడ్డి ఈశ్వర్, రాజేందర్ నాయక్, వెంకటరెడ్డి మూడేడ్ల వెంకట్ రెడ్డి, నల్లవెల్లి సర్పంచ్ కిషన్ నాయక్, యాదయ్య, సంగెమ్ రవి, గాలయ్య, సోప్పరి శ్రీను, తదితరులు పాల్గొని వెంకటరెడ్డికి అభినందనలు తెలిపారు.

## తప్పులకు తావివ్వద్దు

**జిల్లెడు చౌదరిగూడ, జులై 10, (ప్రభాతవార్త):** గ్రామాలలో నిర్వహిస్తున్న ఓటరు జాబిత సవరణలో తప్పులు జరగకుండ చూసుకోవాలని తహసీల్దారు జగదీశ్వర్, ఎంపిడిఓ పుష్పలత అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని లక్ష్మీ ్మదేవిపల్లి గ్రామాన్ని వారు సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న ఓటరు జాబిత కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం చౌదర్‌గూడ మండలంలో ముమ్మరంగా కొనసాగుతోందని తెలిపారు. గ్రామంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హుడిని ఓటరుగా నమోదు చేసేలా బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు రాంచంద్రయ్య, బందయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకట నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణరెడ్డి, అంకం శేఖర్, పాండు, అజయ్, రవీందర్, రామకృష్ణ, గోపాల్, భారతమ్మ, యాదయ్య, తన్వి, బీఎల్‌ఓలు, తదితరులు పాల్గొన్నారు.



## రైతు భరోసా నిధుల విడుదలపై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ జిల్లా ఉపనాధ్యక్షులు బోడి వెంకట్‌రెడ్డి

**దౌల్తాబాద్, జులై 10, ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రభుత్వం వానాకాలం పంట పెట్టుబడి సాయం కింద రూ.1,009 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యాక్షులు బోడి వెంకట్‌రెడ్డి అభినందించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ..క్లిష్ట పరిస్థితుల్లో కూడా ప్రభుత్వం రైతులకు అండగా నిలవడమే కాకుండా, ఇచ్చిన మాట ప్రకారం పెట్టుబడి సాయాన్ని అందించడం అభినందనీయమని కొనియాడారు. రైతుల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చూపుతున్న ప్రత్యేక చొరవ, నిబద్ధత అపూర్వమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తుందని వెంకట్‌రెడ్డి వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం దూసుకుపోతోందని, అందులో భాగంగానే ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడత పంపిణీ విజయవంతంగా పూర్తి చేశామని, రెండో విడత కూడా త్వరలోనే ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో అపరిష్కృతంగా ఉన్న కొత్త రేషన్ కార్డుల సమస్యను పరిష్కరించి, అర్హులైన పేదలకు కార్డులు పంపిణీ చేసే ప్రక్రియను వేగవంతం చేశామని ఆయన తెలిపారు. మాట తప్పని, మడమ తిప్పని ప్రభుత్వంగా రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తోందని చెబుతూ, నిధుల విడుదలకు సహకరించిన ముఖ్యమంత్రికి కాంగ్రెస్ పార్టీ తరపున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభాకర్‌రెడ్డికి మైనారిటీ నేతల సన్మానం

**ఘట్‌కేసర్, జులై 10, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమితులైన బొక్క ప్రభాకర్‌రెడ్డిని కాంగ్రెస్ మైనారిటీ విభాగం నాయకులు సన్మానించారు. ఘట్‌కేసర్-6 డివిజన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎం.ఎ.ఫారూఖ్ ఆధ్వర్యంలో ప్రభాకర్‌రెడ్డిని శుక్రవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలదండలతో సన్మానించి మిఠాయి తినిపించారు. ప్రభాకర్‌రెడ్డి నాయకత్వంలో డివిజన్ కాంగ్రెస్‌పార్టీ మరింత బలోపేతం అవుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ టీపీసీసీ సోషల్ మీడియా మేడ్చల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ మహమ్మద్ అబ్దుల్‌ఖయ్యూమ్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మోహమ్మద్ రఫీయుద్దీన్, కమర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

**శామీర్‌పేట, జులై 10, ప్రభాతవార్త:** అనారోగ్యంతో ఉండి నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న జగ్గంగూడ గ్రామానికి చెందిన బాధితురాలు కటిక శకుంతల వైద్య ఖర్చుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎల్ఓసి 2లక్షల50వేల రూపాయల చెక్కు మంజూరు అయినట్లు మేడ్చల్ ఎఎంసి మాజీ వైస్‌చైర్మన్ ఇర్రి రవీందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మూడు చింతలపల్లి మండలంలోని జగ్గంగూడ గ్రామానికి చెందిన (14వ వార్డులోని) కటిక కిషన్ భార్య కటిక శకుంతల అనారోగ్యంతో ఉండి నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. ఆ చెక్కును వారి కుటుంబ సభ్యులకు ఇర్రి రవీందర్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొని అందజేశారు. అయితే బాధిత కుటుంబ సభ్యులు మేడ్చల్ ఎఎంసి మాజీ వైస్‌చైర్మన్ ఇర్రి రవీందర్‌రెడ్డిని ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం ఇప్పించాలని కోరగా దీనికి ఆయన సానుకూలంగ స్పందించి మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ ప్రతిపాదనలతో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సంప్రదించి ఆమె అనారోగ్య పరిస్థితిని వివరించగా మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి ప్రజా ప్రభుత్వం తరపున ఆమె వైద్యానికి అయ్యే ఖర్చుల కోసం ఆర్థిక సహాయంగా 2లక్షల50వేల రూపాయల చెక్కును (మంజూరు చేయించి) అందజేసినట్లు మాజీ వైస్‌చైర్మన్ ఇర్రి రవీందర్‌రెడ్డి తెలిపారు. బాధిత కుటుంబానికి శకుంతల వైద్య ఖర్చుల కోసం నిమ్స్ హాస్పిటల్‌కు ఎల్ఓసి రూ. 2.5లక్షల చెక్కును ఇవ్వటం పట్ల కుటుంబ సభ్యులు ప్రజాప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. సహకరించిన డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్‌కు, మేడ్చల్ ఎఎంసి మాజీ వైస్‌చైర్మన్ ఇర్రి రవీందర్‌రెడ్డికి కుటుంబ సభ్యులు దన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ ఎఎంసి మాజీ వైస్‌చైర్మన్ ఇర్రి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలను ఆరోగ్య పరంగా ఆదుకోవటానికి సిఎం రిలీఫ్‌ఫండ్, ఎల్ఓసి ద్వారా



జగ్గంగూడ గ్రామానికి చెందిన కటిక శకుంతల అనారోగ్యంతో ఉండి నిమ్స్‌లో చికిత్స పొందుతున్నందున ప్రభుత్వ ఆర్థిక సహాయంగా రూ.2.5లక్షలు (ఎల్ఓసి) చెక్కు పంపిణీ మేడ్చల్ ఎఎంసి మాజీ వైస్‌చైర్మన్ ఇర్రి రవీందర్‌రెడ్డి,పాల్గొన్న తదితరుల దృశ్యం

ప్రభుత్వ నిధులు ఉపయోగపడుతున్నాయన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజాపాలన అందిస్తూ అన్ని వర్గాల వారికి చేయూతగ నిలుస్తున్నారని, పేదలకు అండగా ఉంటున్నారని అన్నారు. బాధిత కుటుంబ సభ్యులు పేదవర్గానికి చెందిన వారని ప్రభుత్వం ఎల్ఓసి చెక్కును మంజూరు చేసినందుకు ఆయన వారికి సిఎంకు, మంత్రికి, డిసిసి అధ్యక్షునికి దన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మూడుచింతలపల్లి మున్సిపాల్టీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జాఫర్, మాజీ ఉపసర్పంచు జింకల నరసింహ్మా, 14వ వార్డు ఇంచార్జి బుద్ది సదానందం, కాంగ్రెస్ నాయకులు జశ్వంత్‌రెడ్డి, విష్ణురెడ్డి, జగదీశ్వర్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# బస్తీదవాఖానల్లో వైద్య సేవలు మరింత మెరుగుపర్చాలి

**రంగారెడ్డి అర్బన్, జులై 10, ప్రభాతవార్త:** ప్రజలకు నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా.స్వర్ణ కుమారి అధికారులను ఆదేశించారు. బస్తీ దవాఖానల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. శుక్రవారం డీఎంహెచ్‌వో పాండురంగ నగర్, బుద్వేల్ బస్తీ దవాఖానలను ఆకస్మికంగా సందర్శించి అక్కడి వైద్య సేవలను సమగ్రంగా పరిశీలించారు. ఓపీ సేవలు, ఔషధాల నిల్వలు, ప్రయోగశాల సేవలు, రోగుల నమోదు విధానం, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న ఆరోగ్య సేవలు, టీకాల కార్యక్రమం, వైద్య సిబ్బంది హాజరు, పరిశుభ్రత, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో మాట్లాడిన డీఎంహెచ్‌వో ప్రతి రోగికి మర్యాదపూర్వకంగా సేవలు అందించడంతోపాటు అవసరమైన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో విశ్వాసం పెరిగేలా సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చాలని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆమె ఆదేశించారు. జ్వరం, డెంగ్యూ, మలేరియా, వైరల్ ఇన్ఫెక్షన్ల లక్షణాలతో వచ్చే రోగులను వెంటనే గుర్తించి అవసరమైన పరీక్షలు నిర్వహించి



సిబ్బందితో మాట్లాడుతూన్న డీఎంహెచ్‌ఒ డా.స్వర్ణకుమారి

సకాలంలో చికిత్స అందించాలని సూచించారు. అనుమానాస్పద కేసులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించాలని చెప్పారు. బస్తీ దవాఖానల్లో పరిశుభ్రమైన వాతావరణాన్ని ఎల్లప్పుడూ కొనసాగించాలని, బయోమెడికల్ వ్యర్థాలను నిబంధనల ప్రకారం నిర్వహించాలని, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని డా.స్వర్ణ కుమారి స్పష్టం చేశారు. ఈ తనిఖీలలో సంబంధిత వైద్య అధికారులు, బస్తీ దవాఖానల

# ప్రకృతి సంరక్షణలో విద్యార్థులే భవిష్యత్ నాయకులు




**కడ్తాల్, జులై 10, ప్రభాతవార్త:** ప్రకృతి పరిరక్షణలో విద్యార్థులే భవిష్యత్ నాయకులని, పర్యావరణాన్ని కాపాడే బాధ్యత నేటి బాలలపై ఉందని ప్రముఖులు పేర్కొన్నారు. డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ (సీజీఆర్) సంయుక్త ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల నుంచి ఎంపికైన యంగ్ ఎర్త్ లీడర్స్ కోసం నిర్వహిస్తున్న రెండు రోజుల పర్యావరణ శిక్షణ శిబిరం కడ్తాల్ మండలం అన్మాస్పల్లి ఎర్త్ సెంటర్‌లో ఘనంగా ప్రారంభమైంది. సీజీఆర్ ఫౌండర్ చైర్మన్ లీలా లక్ష్మారెడ్డి, ఫౌండర్ లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐ.గణపతి రెడ్డి, జి. ప్రసన్న కుమార్ లు హాజరై శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న వాతావరణ మార్పులు, జీవవైవిధ్య నష్టం, కాలుష్యం వంటి సమస్యలను ఎదుర్కోవాలంటే చిన్నప్పటి నుంచే విద్యార్థుల్లో ప్రకృతి పట్ల బాధ్యత, అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని అన్నారు. ప్రతి విద్యార్థి మొక్కలను నాటి వాటిని సంరక్షించడం, నీటి వృథాను నివారించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పరిశుభ్రమైన పరిసరాల కోసం కృషి చేయడం వంటి చర్యల ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎస్‌సీఈఆర్టీ ఉపేందర్ రెడ్డి, దిలీప్ రెడ్డి, వైఈఎల్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ యనాల వెంకట్ రెడ్డి, పర్యావరణ శాస్త్రవేత్త ఉమామహేశ్వర్ రెడ్డి, పుడమి వ్యవస్థాపకులు రమేష్ రావు, వైఈఎల్పీ ఇన్‌చార్జ్ రజనీకాంత్, సీజీఆర్ సభ్యులు నగేష్, శంకరయ్య, హనుమంత్, ఉపాధ్యాయులు, యంగ్ ఎర్త్ లీడర్స్‌గా ఎంపికైన విద్యార్థులు పాల్గొన్నారు.

# హస్తం గూటికి బిఆర్ఎస్ నాయకులు

**బషీరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** బషీరాబాద్ మండలం నంద్యానాయక్ తండాకు చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాం అందించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఎమ్మెల్యే నాయకత్వంలో తాండూర్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో కలిసిన వారిలో ఉపసర్పంచ్ గోపాల్, వార్డు సభ్యులు రవి చౌహన్, సేనిబాయి, లక్ష్మీబాయి, సోనిబాయి, పద్మబాయి, రెడ్యానాయక్, రాములు, నారాయణ, తులసీరాం, జయ్‌రాం, శంకర్ ఉన్నారు. ఈ



కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించిన ఎమ్మెల్యే

కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ చందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# నిరుపేదలకు అండగా సిఎం సహాయనిధి

**సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో తిరుపతిరెడ్డి**

**కొడంగల్, జులై 10, ప్రభాతవార్త:** పేదప్రజలకు అండగా సిఎం సహాయ నిధి నిలుస్తుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి అన్నారు. కొడంగల్‌తో పాటు నియోజకవర్గంలోని కొడంగల్, కోస్గీ, దౌల్తాబాద్, బోంరాస్‌పేట్, దుద్యాల, మద్దూర్, గుండుమాల్, కొత్తపల్లి 8 మండలాలకు చెందిన లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ప్రజలు అనారోగ్యానికి గురైతే కార్పోరేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్యం అందించేందుకు సిఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మేన్ నందారం ప్రశాంత్, వికారాబాద్, నారాయణపేట్ జిల్లాల గ్రంధాలయ సంస్థ చైర్మేన్ రాజేష్‌రెడ్డి, వార్ల విజయ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మేన్ అంబయ్యగౌడ్, కాంగ్రెస్ నాయకులు సంజీవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రఘు వర్దన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మేన్ శంకర్‌నాయక్, అసీఫ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందిస్తున్న తిరుపతిరెడ్డి

# గ్రామాన్ని అన్ని రంగాలలో ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

**కుమ్మరిగూడ సర్పంచ్ పోనమోని శ్రీశైలంయాదవ్**

**షాబాద్, జులై 10, ప్రభాతవార్త :** గ్రామాన్ని అన్ని రంగాలలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని కుమ్మరిగూడ గ్రామ సర్పంచ్ పోనమోని శ్రీశైలం యాదవ్ అన్నారు. శుక్రవారం షాబాద్ మండలంలోని కుమ్మరిగూడ గ్రామంలో హెచ్ఎండిఏ నిధులు రూ. 20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలందరి భాగస్వామ్యంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. అన్ని కాలనీలకు సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఇప్పటికే గ్రామంలో నూతనంగా గ్రామపంచాయతీ కార్యాలయం, సీసీ రోడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని సూచించారు. దశలవారీగా అన్ని కాలనీలలో అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నారమోని భరత్ కుమార్, గ్రామస్తులు, తదితరులున్నారు.

# పట్టణ పరిశుభ్రతకు పారిశుధ్య కార్మికులే వెన్నెముక

..ఆరోగ్యం, భద్రత, సంక్షేమానికి ప్రాధాన్యత
..అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి
..మున్సిపల్ కార్యాలయంలో 70మంది పారిశుధ్య కార్మికులకు కిట్లు పంపిణీ

**శామీర్‌పేట, జులై 10, ప్రభాతవార్త:** మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో పరిశుభ్రతకు పారిశుధ్య కార్మికులే (వెన్నెముక) కీలకమని, వారి ఆరోగ్యం, భద్రత, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నట్లు అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కంటం శిరీషకృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం శామీర్‌పేట మండలం అలియాబాద్ మున్సిపల్ కార్యాలయంలో 70మంది మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు నూనెలు, సబ్బులు, వ్యక్తిగత భద్రతా సామాగ్రి (పిపిఇ కిట్లు)ను ఆమె పంపిణీ చేశారు. దీనిలో వైస్‌చైర్మన్ కె.మాలతిమాదవరెడ్డి, కమిషనర్ ఎన్.వెంకట్‌రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులకు ఉద్యోగుల రాష్ట్ర భీమా పథకం (ఇఎస్ఐ) పథకం నమోదు ధృవపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగ కార్మికులకు ఇఎస్ఐ ద్వారా లభించే ఉచిత వైద్య సేవలు, ప్రమాద భీమా, అనారోగ్య భృతి, ప్రసూతి ప్రయోజనాలు, కుటుంబ సభ్యులకు అందే వైద్య సదుపాయాలు సంక్షేమ ప్రయోజనాల పై సంబంధిత అధికారులు వారికి అవగాహన కల్పించారు. ప్రతి కార్మికుడు ఈఎస్ఐ సేవలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యభద్రతను పొందాలని సూచించారు. ఆ తరువాత ఈ సందర్భంగ మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీష కృష్ణారెడ్డి మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు విధి నిర్వహణలో పరిశుభ్రతకు చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. పారిశుధ్య కార్మికులు విధులు బాగా నిర్వహిస్తే సమస్యలు అంటూ ఉండవని మరింత బాధ్యతగా పని చేయాలని వారికి సూచించారు. అవసరమైన భద్రత పరికరాలు, సంక్షేమ




అలియాబాద్ మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్యకార్మికులకు కిట్స్‌ను పంపిణీ చేసిన అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి,పాల్గొన్న వైస్‌చైర్మన్. కమిషనర్, తదితరుల దృశ్యం

పథకాల ప్రయోజనాలు నిరంతరం అందించేలా చర్యలు తీసుకుంటామనాని ఆమె అన్నారు. వైస్‌చైర్మన్ కె.మాలతిమాదవరెడ్డి మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సేవలు సమాజానికి ఎంతో విలువైనవని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి కార్మికులు అందేలా కృషి చేస్తున్నామన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సంక్షేమం, భద్రత, ఆరోగ్యపరిరక్షణ కోసం మున్సిపాల్టీ నిరంతరం చర్యలు చేపడుతుందన్నారు. భద్రతా పరికరాలను విధి నిర్వాహణ సమయంలో ఖచ్చితంగా వినియోగించాలని, పరిశుభ్రమైన పని విధానాలను పాటించటం ద్వారా ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని వారికి కమిషనర్ వెంకట్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం పలువురు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# జలాల్‌పూర్ ఘటనపై ఆందోళన

- సతీష్‌కు ఉపసర్పంచుల సంఘం మద్దతు
- కక్షసాదింపు చర్యలు సరికావన్న రాష్ట్రష అధ్యక్షుడు కార్తీక్

**బషీరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** జలాల్‌పూర్ గ్రామ ఉపసర్పంచ్ సతీష్‌కుమార్‌పై జరుగుతున్న రాజకీయ కక్షసాధింపు చర్యలను రాష్ట్ర ఉప సర్పంచుల సంఘం ఖండించింది. ఉప సర్పంచుల సంఘంరాష్ట్ర అధ్యక్షుడు బొట్ల కార్తీక్ ఆధ్వర్యంలో శుక్రవారం జలాల్‌పూర్ గ్రామానికి చేరుకుని సతీష్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ గ్రామాభివృద్దికి కృషి చేస్తున్న ఉప సర్పంచ్‌పై కక్షసాధింపు చర్యలకు పాల్పడటం బాధాకరమన్నారు. అక్రమ బిల్లులపై సంతకం చేయలేదని కారణంతో ఆయనను వేధిస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్దంగా ఎన్నికైనా ప్రజాప్రతినిధిని అవమానించేవిధంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఈ విషయాన్ని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, పంచాయతీరాజ్ కమిషనర్, వికారాబాద్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరినట్లు పేర్కొన్నారు. కక్షసాదింపు చర్యలు కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా ఉప సర్పంచుల సంఘాల ఆధ్వర్యంలో జలాల్‌పూర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపసర్పంచుల సంఘం జనరల్ సెక్రటరీ మట్ట శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అంగోత్ భాస్కర్ నాయక్, గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి శివకుమార్ గౌడ్, ఉపాధ్యక్షుడు తిరునగారి రోహిత్ కుమార్, వికారాబాద్ జిల్లా కన్వీనర్ చేపల మహేష్, కో-కన్వీనర్ కాశీంపాషా, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని యువతికి గాయాలు

**శంషాబాద్ జులై 10, ప్రభాతవార్త :** గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ యువతికి తీవ్ర గాయాలైన ఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చోటుచేసుకుంది. సిఐ నరేందర్ రెడ్డి వివరాల ప్రకారం...కాచారం టీజంక్షన్ వద్ద ఓ యువతి రోడ్డు ప్రమాదంలో గాయపడినట్లు పోలీసు సిబ్బందికి డయల్100 ద్వారా సమాచారం అందింది. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సుమారు 18 నుంచి 22 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని యువతి తీవ్ర రక్తగాయాలతో రోడ్డుపై పడివున్నట్లు గుర్తించారు. వెంటనే శంషాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె చికిత్స పొందుతోంది. షాబాద్ నుంచి శంషాబాద్ వైపు నడుచుకుంటూ వస్తున్న యువతిని షాబాద్ వైపు నుంచి వేగంగా, నిర్లక్ష్యంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై శంషాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# శాంతియుతంగా సర్వే పనులు చేపట్టాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ వెంకటచారి**

**వికారాబాద్, ప్రభాతవార్త :** స్నేహపూర్వక వాతావరణంలో సర్వే పనులు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) కే.వెంకటాచారి అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో కేపీ లక్ష్మీదేవిపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ జాయింట్ సర్వేపై రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కేపీ లక్ష్మీదేవిపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా వేల కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుందన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ కు గాను పరిగి మండలం సయ్యద్‌పల్లి, కులకచర్ల మండలం అల్లాపూర్ గ్రామాలకు సంబంధించిన 1253 ఎకరాల భూమిని సేకరించవలసిన ఉంటుందని ఆయన తెలిపారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి లోపాలకు తావు లేకుండా రైతుల హక్కులను, సంక్షేమాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. సర్వే చేపట్టే క్రమంలో అధికారులు సమన్వయం, అంకితభావంతో పని చేయాలని ఆయన సూచించారు. ప్రాజెక్టు యొక్క ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయాలని



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ వెంకటచారి

ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వాసుచంద్ర, తహసిల్దార్లు వెంకటలక్ష్మి, పురుషోత్తం, భూ సేకరణ సెక్షన్ సూపరింటెండెంట్ నఫీజ్ ఫాతిమా, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, ఇరిగేషన్ ఇంజనీయర్లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

# ఏడాదిలోపు ఎంపి ల్యాడ్స్ పనులు పూర్తి చేయాలి

**రంగారెడ్డిఅర్బన్, జులై10, ప్రభాతవార్త:** జిల్లాలో ఎంపి స్థానిక ప్రాంతాల అభివృద్ధి నిధి కింద చేపట్టిన అన్ని అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి అధికారులను ఆదేశించారు. ప్రతి పనిని సమగ్ర ప్రణాళికతో అమలు చేస్తూ, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఎంపి ల్యాడ్స్ పనుల పురోగతిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎంపి ల్యాడ్స్‌తోపాటు సీడీపీ. ఎస్‌డీఎఫ్, డీఎంఎఫ్‌టీ, సీబీఎఫ్ తదితర అభివృద్ధి పథకాల కింద చేపడుతున్న పనుల అమలుపైనా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రతి పనికి అవసరమైన అంశాలతో కూడిన చెక్‌లిస్ట్ రూపొందించి దశలవారీగా పరిశీలిస్తూ అమలు చేయాలని, పనుల ఆలస్యం వల్ల వ్యయం పెరిగే అవకాశం ఉన్నందున భూ వివాదాలు, యాజమాన్య సమస్యలు వంటి అంశాలను ముందుగానే గుర్తించి ఫీజిబిలిటీ నివేదికల్లో పొందుపరచాలని తెలిపారు. ఎంపీ ల్యాడ్స్ పనులకు సంబంధించిన అంచనాలను 15 రోజుల్లోగా సిద్ధం చేసి సమర్పించాలని, ముఖ్యంగా జీహెచ్ఎంసీ, మున్సిపల్ పరిధిలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పనుల అమలులో స్థలం లేదా అంచనా వ్యయంలో మార్పులు అవసరమైతే జిల్లా కలెక్టర్ అనుమతి పొందిన తరువాత మాత్రమే అమలు చేయాలని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల కోసం మంజూరైన పనులను ఆయా ప్రాంతాల్లోనే చేపట్టాలని, నాణ్యత నియంత్రణ నివేదికల్లో సూచించిన లోపాలను వెంటనే సరిదిద్ది అవసరమైన రికవరీలు, డిడక్షన్లు చేపట్టాలని సూచించారు. లేకపోతే ఆడిట్ అభ్యంతరాలు ఎదురయ్యే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ప్రతి పనికి ప్రారంభం, మధ్యంతర దశ, పూర్తయిన అనంతరం మూడు దశల్లో జియో ట్యాగింగ్ ఫోటోగ్రాఫ్‌లు తప్పనిసరిగా నమోదు చేయాలని, పూర్తయిన పనులకు అసెట్ హ్యాండోవర్ సర్టిఫికెట్లు జారీ చేసి సంబంధిత రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. పూర్తయిన పనుల వివరాలను వెంటనే ఈసాక్షి పోర్టల్‌లో నవీకరించాలని ఆదేశించారు. అనధికార కాలనీలు లేదా ప్రభుత్వ యాజమాన్యం నిర్ధారణ కాని భూముల్లో పనులను ప్రతిపాదించవద్దని, భూమి యాజమాన్యాన్ని ముందుగానే చట్టబద్ధంగా నిర్ధారించుకోవాలని సూచించారు. కాంట్రాక్టర్లపై పూర్తిగా ఆధారపడకుండా సంబంధిత అధికారులు స్వయంగా క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ పనుల నాణ్యతను పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 148 ఎంపీ ల్యాడ్స్ పనులను నెల రోజుల్లో గణనీయంగా తగ్గించాలని ఆదేశించిన అదనపు కలెక్టర్, ముఖ్యంగా 16వ, 17వ రాజ్యసభ సభ్యుల నిధులతో చేపట్టిన పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అమలు సాధ్యం కాని పనులకు రద్దు ప్రతిపాదనలు పంపడంతో పాటు ఫీజిబిలిటీ నివేదికలు, లైన్ ఎస్టిమేట్లను 15 రోజుల్లోగా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో సీపీఓ సౌమ్య, మున్సిపల్ అధికారులు, ఇంజినీరింగ్ శాఖల అధికారులు, వివిధ అమలు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కిరణ్మయి

# కార్మికుల హక్కుల సాధనకు ఐక్యపోరాటాలకు సిద్ధం

**-ఎఐటియుసి అధ్యక్షులు బాలనర్సయ్య**

**ఘట్‌కేసర్, జులై 10, ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలలోని 29 కార్మిక చట్టాలను రద్దు చేసి తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా పోరాటానికి కార్మికులు సిద్దంగా ఉండాలని ఎఐటియుసి జాతీయ సమితి సభ్యులు రవిచంద్రన్, జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీనివాస్‌లు పిలుపునిచ్చారు.

ఘట్‌కేసర్‌లోని డ్వాక్రా భవనం ఆవరణలో ఘట్‌కేసర్ మండల ఎఐటియుసి 4వ మహాసభ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి జయచంద్ర అధ్యక్షతన జరిగింది.

కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులందరిని పర్మనెంట్ చేయకున్నా కనీస వేతనం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రూ.26 వేలు ఇవ్వాలని చెప్పినా ప్రభుత్వాలు పెడచెవిన పెట్టి పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు. ఎఐటియుసి యూనియన్ ఆధ్వర్యంలలో కార్మికులందరూ మరిన్ని ఐక్య పోరాటాలకు సిద్ధమై సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

యాప్రాల్‌లో ఈనెల 11న శనివారం జరిగే మేడ్చల్ జిల్లా 4వ మహాసభలలో భవిష్యత్ కార్యక్రమాలకు రూపకల్పన చేసుకొని కార్మికులకు న్యాయం జరిగే వరకు మిలిటెంట్ పోరాటాలకు కార్మిక లోకం కదలిరావాలని తెలిపారు. ఈసందర్భంగా జిల్లా మహాసభల పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. ఈసమావేశంలో ఎఐటియుసి ఉపాధ్యక్షులు లొట్టి ఈశ్వర్, మున్సిపల్ సంఘం నాయకులు రాంచందర్ సమక్షంలో ఘట్‌కేసర్ మండల ఎఐటియుసి అధ్యక్షులుగా బాలనర్సయ్య, మండల కార్యదర్శిగా శ్రీనివాస్‌రావు, మండల గౌరవ అధ్యక్షులుగా కల్లూరి జయచంద్రలను ఏకగ్రీవంగా ఎన్నుకొని తీర్మాణించారు.